ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 09, మే 2025 16 పేజీలు





### ఆసుపత్రికి వచ్చే రోగుల యెడల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే

# కఠిన చర్యలు

**జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన డిప్యూటి సిఎం**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల యెడల డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటుందని ప్రజలకు అందుబాటులో ఉండాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గురువారం డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌లతో కలిసి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రిసెప్షన్, హెల్ప్ డెస్క్,

# కర్రెగుట్టలలో మరో ఎన్ కౌంటర్

- ఎనిమిది మావోయిస్టుల మృతి
- మృతుల్లో కేంద్ర కమిటి సభ్యుడు చంద్రన్న
- స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ ...?
- దృవీకరించని పోలీసులు
- ఐఈడి పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులు మృతి
- ఉద్రిత్తంగా మారిన కరిగుట్టలు ప్రాంతం..

చర్ల, మే 8 ( ప్రభాతవార్త) :

తెలంగాణ ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై ఏం జరుగుతుంది అన్న ఆందోళన సర్వత్రా నెలకొంది. భుదవారం కరిగుట్టల్లో భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 19 మావోయిస్టులు మృతి చెందిన సంఘటన మరువక ముందే తాజాగా గురువారం మరో ఎన్ కౌంటర్ జరిగిందని ఈ ఎన్ కౌంటర్ మావోయిస్టు అగ్రనేతలు కేంద్రకమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్ ఆలియాస్ చంద్రన్న 2లో




### గిరిజనానికి ఆర్అండ్‌బి

# వెన్నుపోటు

- పూసుగుంట రహదారి నిర్మాణంలో తెంపరితనం
- లేక లేక వచ్చిన మంజూరు
- గ్రావెల్‌కి బదులుగా సీతారామా కాలువల మట్టి
- ఇరిగేషన్‌కి డబ్బులు కట్టారట
- అంటే నాణ్యమైన మట్టి అవసరం లేదా
- రూ.12కోట్ల నిధులతో నాసిరకం పనులు
- ఏ సరుకైనా ఫర్వాలేదంటున్న ఇంజనీర్లు
- హుటాహుటిన తనిఖీ చేసిన ఎంఎల్ఏ జారె
- పనికిమాలిన పనులను సహించబోనని హెచ్చరిక

అశ్వారావు పేట-ప్రభాతవార్త














## ఆసుపత్రికి వచ్చే రోగుల యెడల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

ఓ ల్డైజ్ క్లినిక్, ఐసియూ వార్డు, ఫార్మా విభాగం, ఫిమేల్ వార్డు, ల్యాబ్ లను డిప్యూటీ సీఎం, మంత్రుల బృందం పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల విషయమై ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలించారు. రోగులకు అవసరమైన మందుల స్టాక్ అందుబాటులో ఉన్నాయా, ఎమర్జెన్సీ మందుల స్టాక్ వివరాలను తెలుసు కున్నారు. రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు ఏ విధంగా ఉన్నాయి, పూర్తి స్థాయిలో మందులు ఇస్తున్నారా, ప్రైవేట్ కు ఏమైనా రాస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజు ఔట్ పేషెంట్ సంఖ్య ఎంత ఉంటుంది, ఏ రకమైన వ్యాధిగ్రస్తులు అధికంగా వస్తున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందిస్తున్న ఆహార నాణ్యతను మంత్రులు పరిశీలించారు. ల్యాబ్ లో ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయి, ఫలితాలు ఇవ్వడానికి ఎంత సమయం పడుతుంది ఆరా తీశారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది తమ వేతనాలు రెగ్యులర్ గా అందేలా చర్యలు చేపట్టాలని, సేవలను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ, వైద్య ఆరోగ్య శాఖామాత్యులకు వినతిపత్రం అందజేశారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, వైద్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్, టిజి ఎంఐడిసి ఎండి ఫణీంద్ర రెడ్డి, ఇఇ ఉమామహేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్యాధికారులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

యువత మాదక ద్రవ్యాల మాయలో పడకుండా బంగారు భవిష్యత్ కి బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ అభియాన్ క్రింద అవగాహన కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలన మీద గ్రామస్థాయిలో పనిచేసే ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు, అటెండర్స్, మహిళా ఉద్యోగినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలందరూ గ్రామాలలో



పురుషులు, యువతీ యువకులు మత్తుమందుకు, ఆల్కహాల్‌కి, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండే విధంగా అవగాహన కలిగించాలన్నారు. మాదకద్రవ్యాల వాడకంవల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించాలన్నారు. మన జిల్లా మాదకద్రవ్య రహిత జిల్లాగా ఏర్పడేందుకు అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం కంచి వెల్ఫేర్ సొసైటీ హైదరాబాద్ ఎన్‌జీఓ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ చేతుల మీదుగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే అటెండర్స్ కి, ఆశా కార్యకర్తలకి, పారిశుద్ధ్య కార్మికులకి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీమహిళ కుటుంబంలో, సమాజంలో కీలకపాత్రను పోషిస్తుందన్నారు. అమ్మ సేవలను వెలకట్టలేమని, అందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. డీడబ్ల్యుఓ ఫ్లోరెన్స్, డీఆర్‌డీఓ వసంత డీపీఒ స్వరూప తిరుమల బ్యాంక్ చైర్మన్, కంచి వెల్ఫేర్ సొసైటీ పరమేశ్వరిశర్మ, హెల్త్ డిపార్ట్మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్యలు రావద్దని, ప్రతీ ఇంటికి తాగునీటి సరఫరా సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మండలాల వారీగా వివిధ శాఖల అధికారులు తాగునీటి సరఫరాపైన ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకున్నారని యాక్షన్ ప్లాన్ గురించి గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏ ఒక్క గ్రామంలో తాగునీటి సమస్యలు రాకుండా సంబంధిత శాఖల అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలాల వారీగా ఎలాంటి తాగునీటి వనరులు ఉన్నాయి? అందులో నీటి నిల్వలు ఎంత మేరకు ఉన్నాయని, వేసవి కాలం అంతా అవి సరిపోతాయా, ఒకవేళ సరిపోక పోతే తీసుకోవాలిసిన ప్రత్యామ్నాయ చర్యల గురించి ఇరిగేషన్, పంచాయతీరాజ్ మున్సిపాలిటీ అధికారులతో క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు. ఎక్కడైనా మోటార్, పైపుల రిపేర్లుంటే తనదృష్టికి తీసుక వచ్చి మరమ్మత్తు పనులను చేయించాలన్నారు. పలానా దగ్గర తాగునీటి సమస్య ఏర్పడింది అని తెలియగానే వెంటనే సంబంధితశాఖ అధికారి వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి ఆసమస్యను తీర్చి ప్రజలకు తాగునీటిని అందించాలన్నారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# లింగ నిర్ధారణ భ్రూణహత్యలు నేరం

**- రూ.50వేలు జరిమానా ఐదేళ్ల జైలుశిక్ష**

**- డాక్టర్ ఉదయ్‌కిరణ్**

*ఎర్నెట, మే 8 ప్రభాతవార్త :*



లింగ నిర్ధారణ భ్రూణ హత్యలు చట్టరీత్యా నేరమని అలాంటి చర్యలకు పాల్పడిన వారికి రూ.50వేలు జరిమానా, ఐదేళ్ల జైలు శిక్ష ఉంటుందని మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కిరణ్ అన్నారు. ఉమ్మడి మండలాల పరిధిలో గత ఏడాది సెప్టెంబర్ నుండి డిసెంబర్ కాలంలో ఐదు గర్భిణీలు తమ కుటుంబ సభ్యులతో కలిసి సమీప స్కానింగ్ కేంద్రాలలో స్కానింగ్ నిర్వహించుకుని భ్రూణహత్యలు అబార్షన్లకు పాల్పడినట్లు దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సహకరించడం సైతం నేరమని, పిసిపి ఎన్డిటి 1994 చట్టరీత్యా శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఆడభ్రోణ్ హత్యలను నిరోధించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రజలు సహకరించాలని కోరారు. వైద్యులు ఆర్ఎంపీలు స్కానింగ్ సెంటర్ యజమానులు విషయాలను గమనించాలని సూచించారు.

## కరిగుట్టలలో మరో ఎన్ కౌంటర్

(మొదటి పేజీ తరువాయి..)

స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ మృతిచెందినట్లు తెలిసింది. వీరితోపాటు మరో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారని ప్రచారం జరిగింది. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం ఊసూరు బ్లాక్ లంకపల్లి కొండలపై తెలంగాణ గ్రేహౌండ్స్ బలగాలు మావోయిస్టుల మధ్య హోరాహోరీగా ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేతలు మృతిచెందినట్లు తెలిసింది. ఇరువురి జరిజన కాల్పులు అనంతరం గ్రేహౌండ్స్ బలగాలు వెనుదిరుతున్న క్రమంలో మావోలు అమర్చిన ఐఈడీ పేలి ముగ్గురు జవాన్లు మృతిచెందారు. మరో ఆరుగురికి గాయలైయ్యాయి. మృతిచెందిన గ్రేహౌండ్స్ బలగాలను హుటాహుటిన వరంగల్ ఎంజిఎం హాస్పటల్ కి తరలించారు. మృతిచెందిన వారిలో కానిస్టేబుల్స్ సందీప్, పవన్ కళ్యాణ్, శ్రీధర్ లుగా తెలిసింది. వరంగల్ జిల్లా పైడిపల్లి గ్రామానికి చెందిన ఆర్ ఎస్ ఐ రన్ దీర్ తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ను హెలికాప్టర్ ద్వారా వరంగల్ ఎం జి ఎం వైద్యశాలకు తరలించారు. రన్ దీర్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ ఏఐజి వైద్యశాలకు తరలించారు. వరంగల్ ఎంజిఎం లో భద్రపరిచిన గ్రేహౌండ్స్ మృతదేహాలను డిజిపి జితేంద్ర, గ్రేహౌండ్స్ డిజి స్టీఫెన్ రవీంద్ర లు సందర్శించి నివాళి అర్పించారు. కాగా మావోయిస్టు అగ్రనేతలు చంద్రన్న బండి ప్రకాష్ ల మృతిపై పోలీసు అధికారులు అధికారికంగా దృవీకరించలేదు..

## విద్యార్థుల నైపుణ్యం పెంపొందించేందుకే శిక్షణ తరగతులు



*లింగాలఘణపురం, మే 8 ప్రభాతవార్త :*

లింగాలఘణపురం మండలం నవాబుపేట ప్రభుత్వ హైస్కూల్‌లో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ ఇతర కల్చరల్(డాన్స్) తరగతులను గురువారం ప్రారంభించినట్లు తాజామాజీ ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ఈ వేసవి కాలంలో విద్యార్థుల సమయాన్ని వృధా చేయకుండా స్పోకెన్ ఇంగ్లీష్ ఇతర కల్చర్(డాన్స్) కార్యక్రమాల్లో విద్యార్థులకు అందించాలని ఉద్దేశంతో ఈ తరగతులను నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు నోటు పుస్తకాలు స్నాక్స్ అందిస్తూ విద్యార్థుల యొక్క నైపుణ్యాన్ని పెంపొందించాలని ఉద్దేశంతో ఈ తరగతిలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సిద్దిలక్ష్మీ, రావుల సదానందం, రంపే ఉపేందర్, టీచర్లు శ్రావణి, రాకేష్ పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

*రఘునాథపల్లి, మే 8 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలకేంద్రంలో దుర్గామాత ఉత్సవాల సందర్భంగా గురువారం స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు వై. కుమార్ గౌడ్, మండల కొ ఆర్డినేటర్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ నూనేముంతల యాకస్వామి గౌడ్, యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, జిల్లా యువజన నాయకులు లోక్కుంట్ల సృజన్ కుమార్, మర్కాల మహేందర్, ఏడ్ల బాలరాజు, బాల్నే పరశురాములు, ముప్పిడిసాంబ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్ సద్వినియోగం చేసుకోండి

*ఎర్నెట, మే 8 ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ మడిపల్లి ఐలయ్య అన్నారు. మండల కేంద్రంతోపాటు వెల్దంద హనుమంతపురం మచ్చుపాడు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన క్యాంపులను గురువారం ప్రారంభించిన ఆయన మాట్లాడారు. వేసవి సెలవులను పురస్కరించుకుని ఐదు నుండి 18 సంవత్సరంల విద్యార్థిని విద్యార్థులకు ఐక్యూజిక్ ఇండోర్ గేమ్స్‌తో పాటు వివిధ అంశాలపై ఉదయం 8నుండి 11గంటల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహింపబడతాయని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హెచ్ఎంలు అంజిరెడ్డి, సామ్యూల్, ఆనంద్, యాదగిరి, ఏపిసి చైర్ పర్సన్ బైరగోని మంజుల, ఉపాధ్యాయులు విజయ, మాధవి, వంగ రవి వాలంటీర్లు రామ మాధవి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ట్రైబల్ మ్యూజియంలో గిరిజనేతర్ల వ్యాపారాలను తొలగించాలి -ఏఎస్పీ


భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




భద్రాచలం ఐటీడీఏ పరిధిలో ఉన్నటువంటి ట్రైబల్ మ్యూజియంలో గిరిజనేతర్లు చిరు వ్యాపారాలు కొనసాగించడానికి అవకాశం ఇవ్వద్దని ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు మల్లు దొర అధికారులను డిమాండ్ చేశారు. కోయ ఆదివాసీలు వ్యాపారాలు సాగిస్తున్న అట్టి వ్యాపారాల మధ్యలో కొందరు గిరిజనేతరులు వ్యాపారాల కోసం స్థావరాలు ఏర్పరచుకోవడానికి ప్రయత్నాలు సాగిస్తుండగా అట్టిస్థావరాల ఏర్పాట్లును గురువారం ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా మల్లుదొర మాట్లాడుతూ .. కోయ ఆడవాళ్లను పెళ్లిళ్లు చేసుకొని కోయ ఆడవాళ్ళ పేరుతో అక్కడ షాపులు ఏర్పాటు చేసుకోవడానికి కొందరు అక్రమార్కులు సిద్ధపడ్డారని, అట్టి గిరిజ నేతర్ల షాపుల ఏర్పాట్లుకు ఐటిడిఏలోని అధికారులు అనుమతి ఇవ్వడం విడ్డూరమని ఆరోపించారు. కావున ట్రైబల్ మ్యూజియం ప్రాంతంలో అట్టి వ్యాపారాల విషయంలో కోయ ఆదివాసులకు మాత్రమే అవకాశం ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కంగాల వెంకటేష్, రామ్మూర్తి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలుచోట్ల ఉరుములతో కూడిన భారీ వర్షం

బూర్గంపహాడ్, మే 9 ,ప్రభాతవార్త:



వాతావరణం ఒక్కసారిగా చదవడంతో మండలంలో మండలంలో గురువారం భారీ వర్షం కురిసింది. పలుచోట్ల ఉరుములతో వర్షం పడింది. తాళగుమ్మూరు, ఇర వెండి ,నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, గ్రామాలలో పిడుగులు పడ్డాయి. రెడ్డిపాలెం గ్రామంలోని కొబ్బరి చెట్టుపై పిడుగు పడింది .ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ అకాల వర్షంతో జనజీవనం ఇబ్బందులు పడ్డారు.

# అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

**- ఏడుగురు నిందితుల అరెస్ట్**

**- రూ.2.75లక్షల విలువగల గంజాయి స్వాధీనం**

అశ్వారావుపేట రూరల్, మే 8 ప్రభాతవార్త:




అక్రమంగా తరలిస్తున్న 2.75లక్షల విలువ చేసే గంజాయిని స్థానిక పోలీస్‌లు గురువారం పట్టుకున్నారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సరఫరా చేస్తున్న వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న గంజాయిని సిఐ నాగరాజు మీడియా ముందు హాజరు పర్చి వివరాలు తెలిపారు. నిషేదిత గంజాయిని ఏడుగురు వ్యక్తులు మూడు మోటారు సైకిళ్లపై ఊట్లపల్లి వైపు నుండి అశ్వారావుపేట వైపుకి వస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు వాహన తనిఖీలు చేస్తుండగా అశ్వారావుపేట పోలీసులు భద్రాచలం రోడ్డులోని హెచ్‌పి పెట్రోలు బంకు వద్ద పట్టుకుని విచారించారు. వీరి వద్ద నుండి 5.5 కేజీల గంజాయి, ఆరు సెల్‌ఫోన్‌లు, మూడు మోటారు సైకిళ్ళు స్వాదీనపరచుకున్నట్లు తెలిపారు. పోలీస్‌లు పట్టుబడిన వారిలో అశ్వారావుపేటకు చెందిన షేక్ ఫిరోజ్ ఖాన్, గండికోట ప్రభు కుమార్, పసుపులేటి గోపీచంద్, జంగారెడ్డిగూడెంకు చెందిన పుట్టా జగదీష్, ఇర్లపాడుకు చెందిన ఆవుల సుధీర్ రెడ్డి, ఉప్పలూరుకు చెందిన తిరువీధుల కార్తీక్, హైదరాబాద్‌కు చెందిన బుల్లా సంజయ్ లు ఉండగా వీరితో పాటు పరారీలో ఉన్న గంజాయి వ్యాపారి అయిన రాము, కొంత మంది నియోగదారులు ఉన్నారని తెలిసిందని సిఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యాయతి రాజు, హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర రావు, కానిస్టేబుళ్ళు హరిబాబు, కృష్ణ ప్రసాద్, రమేష్ రావు, రామకృష్ణ, నరేష్ బాబు, భానుచందర్, వెంకటేశ్వరరావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై టాస్కోఫ్ధర్స్ దాడి

**- 12 మంది పేకాట రాయుళ్ల అరెస్టు**

పినపాక ప్రభాత వార్త, మే 8 :

మండల పరిధిలోని పిట్టాతోగు సమీపంలో పేకాట స్థావరాలు పై టాస్క్ ఫోర్స్ పోలీసులు గురువారం దాడి చేశారు. ఇ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ రాజకుమార్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు పిట్టతోగు సమీపంలో పేకాట ఆడుతున్న స్తావరాలపై రైడ్ చేసి 12 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నారు. వారి వద్ద మూడు లక్షల పదకొండు వేల రూపాయలు, 11 ద్విచక్ర వాహనాలు, ఒక కారు,12 సెల్ ఫోన్స్ సీజ్ చేసి ఇ బయ్యారం పోలీస్ స్టేషన్లో అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగినదని తెలిపారు. ఇంకొంతమంది వ్యక్తులు పరారీలో ఉన్నారన్నారు. వాళ్ళని గుర్తించి వాళ్ళ మీద కేసు నమోదు చేయడం జరుగుతుంది అని ఎస్సై రాజకుమార్ తెలిపారు.

# వరకట్న వేధింపుల కేసులో వ్యక్తికి జైలు శిక్ష

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

వరకట్న వేధింపుల కేసులో వ్యక్తికి గురువారం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ భద్రాచలం న్యాయమూర్తి ఎం.శివనాయక్ ఆరు నెలల జైలు శిక్ష విధించారు. వివరాలలోకి వెళితే బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన యారం కోటిరెడ్డి అనే వ్యక్తి తన భార్య అయిన శ్రీలక్ష్మీను అదనపు కట్నం కావాలని వేధిస్తున్నాడని శ్రీలక్ష్మి బూర్గంపహాడ్ పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా పోలీసులు క్రైమ్ నెంబర్ 149/2016గా ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టు నందు పిటీషన్ దాఖలు చేశారు. కాగా ఈ కేసు తుది తీర్పును న్యాయమూర్తి శివనాయక్ గురువారం శిక్షను అమలు చేశారు. ముద్దాయి యారం కోటిరెడ్డికు ఆరు నెలల జైలు శిక్ష, రూ.500ల జరిమానా విధించారు.




# చెరువులో పడి వ్యక్తి మృతి..

ఇల్లందుటౌన్, మే 8, ప్రభాతవార్త:



పట్టణంలోని ఇల్లందులపాడు చెరువులో ప్రమాదవశాత్తు సింగరేణి విశ్రాంత ఉద్యోగి ధరావత్ హచ్యనాయక్ (72) గురువారం మృతి చెందాడు. 22వ వార్డుకు చెందిన హచ్యనాయక్, మరో వ్యక్తితో కలిసి ఇల్లందుల పాడు చెరువులోకి వెళ్లి చిక్కుకున్నట్టు తెలిసింది. మృతదేహన్ని బయటకు తీసి పోలీసులు ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# లారీ, ద్విచక్ర వాహనం ఢీ

**- యువతికి తీవ్ర గాయాలు**

వైరా,మే08,ప్రభాతవార్త:





వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ వద్ద లారీ స్కూటీ ఢీకొని ఖమ్మం మున్సిపాలిటీలో పనిచేస్తున్న అడపా భవాని అనే యువతికి తీవ్ర గాయలయ్యాయి. ఖమ్మం నుండి వైరా వైపు వస్తున్న అడపా భవాని స్కూటీ లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఇదే సమయంలో అటువైపు వెళుతున్న ఖమ్మం రూరల్ ఆర్ఐ ప్రసాద్ రక్తపు మడుగులో ఉన్న భవానిని తన వాహనంలో వైరా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రభుత్వం వైద్యులు చికిత్స అందించి మెరుగైన వైద్యసేవలు కోసం ఖమ్మం తీసుకెళ్లాలని సూచించారు. ఆర్ఐ ప్రసాద్ గాయపడ్డ భవాని బ్యాగులోని ఐడి కార్డును గుర్తించి ఖమ్మం మున్సిపాల్ కమీషనర్ సిసికి సమాచారం అందించారు. దీంతో సిసి పవన్ ఆమె వివరాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆర్ఐ ప్రసాద్ ప్రమాదం జరిగిన యువత పట్ల చూపిన ఆదరణతో మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 22 మందికి జరిమానా

కొత్తగూడెం లీగల్, మే 8 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 22 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు గురువారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్. ఐ. జి. విజయలక్ష్మి కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా పన్నెండు గురిని (12) ఆపి బ్రేత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా జరిమానా విధించారు. కొత్తగూడెం మూడ్ అవ్వటానికి పురుషోత్తం కథనం ప్రకారం ముగ్గురు మద్యం త్రాగి వాహనంలో నడుచుండగా బ్రీతింగ్ అనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం త్రాగినట్లు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి నేరం ఒప్పుకొనగా మేజిస్ట్రేట్ జరిమానా విధించగా, అట్టి జరిమానా చెల్లించారు. పాల్వంచ టౌన్ ఎస్ హెచ్ ఓ ఐ. జీవన్ రాజ్, డి. రాఘవయ్య ల పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా ఏడుగురు వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేటివ్ విచారించగా నేరం ఒప్పుకున్నారు.వెంటనే జరిమానాలు విధించగా అట్టి జర్మానాలు చెల్లించారు.

# తలసేమియా వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

**-తలసేమియా వ్యాధి కలిగిన యువతి, యువకులు పెండ్లి చేసుకోరాదు**

**-జిల్లా గైనకాలజీ సొసైటీ ప్రెసిడెంట్ డా.జయభారతి**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : తలసేమియా వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా గైనకాలజీ సొసైటీ ప్రెసిడెంట్ డా.జయభారతి పేర్కొన్నారు. గురువారం ప్రపంచ తలసేమియా దినం 2025 సందర్భంగా ఆమె ప్రభాతవార్తతో మాట్లాడారు. తలసేమియా అనేది ఒక జన్యుపరమైన రక్తహీనతను కలిగించే వ్యాధి అని, ఇది తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమించే ఆటోజోమల్ రెసిసివ్ వ్యాధి అన్నారు. ఈ వ్యాధి ఉన్న వారు బ్రతికినంతకాలం రక్తం ఎక్కించుకోవాలని, చీలేషన్ ట్రీట్‌మెంట్ పొందుతుండాలని, దీనికి చికిత్స స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్ అని, ఎముకల్లోని మూలుగు మార్పిడి లేదా జీన్ థెరపీ - ఇవి చాలా ఖరీదైనవని, సామాన్యులకు అందుబాటులో లేనివన్నారు.

**-ఈ వ్యాధి నివారణకు ఒకటే మార్గం**

ప్రస్తుతం భారతదేశంలో ఈ వ్యాధి ఎక్కువగా ఉందని, సుమారు లక్షమంది వరకు వ్యాధిగ్రస్తులు ఉన్నారని, 40 లక్షల మంది వ్యాధి యొక్క జీన్ కలిగిన వారు (క్యారియర్స్) ఉన్నారని డా.జయభారతి తెలియజేశారు. ఇండియాని తలసేమియా క్యాపిటల్ అని అంటారని పేర్కొన్నారు. ఈ వ్యాధిని నివారించడానికి ప్రతి ఒక్క గర్భిణీకు హెచ్‌బీ ఎలక్ట్రోఫోరిసిస్ అనే పరీక్ష చేయించాలని, ఈ పరీక్షను యూనివర్సల్ యాంటెనటల్ స్క్రీనింగ్ టెస్ట్‌గా భారత ప్రభుత్వం ఆమోదించిందని, ఈ పరీక్ష అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో, స్థానిక రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకులలో ఉచితంగా చేస్తారని తెలియజేశారు.

ఇద్దరు తలసేమియా వ్యాధిగ్రస్తులైన యువతీ, యువకులు వివాహం చేసుకోరాదని, ఒకవేళ చేసుకున్నట్లయితే గర్భంలోని బిడ్డకు ఉమ్మనీరు పరీక్ష చేయాలని, అలాగే పుట్టిన ప్రతి బిడ్డకు కూడా ఈ పరీక్ష చేయాలని తెలిపారు. ఇద్దరు వ్యాధి గ్రస్తులు వివాహం చేసుకోకుండా చట్టం చేయడం ద్వారా ఇటలీ, గ్రేస్, టర్కీ లాంటి దేశాలు ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాయని, ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం ద్వారా మనం కూడా ఈ వ్యాధిని నిర్మూలించవచ్చునని, రక్తహీనత కలిగిన ప్రతివారూ మెన్‌జర్ ఇండెక్స్ అనే పరీక్ష చేసుకోవాలని, ఈ ఇండెక్స్ తక్కువగా ఉండే, హెచ్‌బీ ఎలక్ట్రోఫోరిసిస్ చేసుకుని వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని తెలియజేశారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో జిల్లా సెక్రటరి డా.పద్మావతి ఉన్నారు.




# ఇల్లు లేని పేద వారికే ఇందిరమ్మ పథకం

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక అబ్బులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



అర్హత కలిగి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ పథకం వర్తిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక అబ్బులు అన్నారు. గురువారం మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంక అబ్బులు మాట్లాడుతూ.. ప్రజా పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమంపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని, ముఖ్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా అర్హత కలిగి గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ పథకాన్ని వర్తించేలా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే కాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పేదవారి చెంతకే ఇందిరమ్మ పథకం లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని అన్నారు. దీనిలో భాగంగా దుమ్ముగూడెం మండలంలో పేదలకే ఇండ్ల పథకం వచ్చేలా అధికారులు, కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో ఒకటికి పది సార్లు సర్వే చేసి అర్హుల పేర్లను జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. ప్రతిపక్ష పార్టీల మాయ మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలకా వెంకటరమణారెడ్డి, మట్ట శివాజీ, జీరి సత్యనారాయణ రెడ్డి ఖిల్లా శేఖర్, మాజీ సర్పంచ్ కట్టం కృష్ణ, తోటమల్ల సుధాకర్, కొండపల్లి నరేంద్ర, ధర్మేంద్ర, మారయ్య, లంక రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో గాలివాన భీభత్సం

**-భయబ్రాంతులకు గురి చేసిన పిడుగుపాటు**

**-విద్యుత్ సరఫరాలో అంతరాయం**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని గురువారం సాయంత్రం వాతావరణంలో పెనుమార్పులు సంబవించి ఒక్కసారిగా ఈదురుగాలులు, పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వర్షం అతి పెద్దగా పడడంతో రోడ్లపై వెళ్తున్న వాహనదారులు, పాదచారులు షెడ్ల కింద తలదాచుకున్నారు. పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో గల ఒక ఇంట్లో కొబ్బరిచెట్టుపై పిడుగు పడి చెట్టు భారీ మంటలతో దగ్ధమైంది. ఇది చూసిన చుట్టుపక్కల వాళ్ళు భయబ్రాంతులకు గురయ్యారు. పిడుగు పడిన ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. అదేవిధంగా గాలివాన దుమారానికి చెట్ల కొమ్మలు, పలు ప్రధాన కూడళ్ళల్లో ఏర్పాటు చేసిన




ఫ్లెక్సీలు ఎగిరి విద్యుత్ వైర్లపై పడడంతో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షం సుమారు 45 నిమిషాల పాటు ఎడతెరిపి లేకుండా కురిసి శాంతించడంతో విద్యుత్ అధికారులు యుద్ధప్రాతిపదికన వైర్లపై పడిన చెట్ల కొమ్మలను, ఫ్లెక్సీలను తొలగించి విద్యుత్‌ను పునఃరుద్ధరణ చేశారు. పలు కాలనీలో విద్యుత్ పునఃరుద్ధరించడం ఆలస్యం ఇవ్వడంతో కాలనీ వాసులు కొంత ఇబ్బంది పడ్డారు.

# మనోహరంగా రామయ్య కళ్యాణం

**-నేత్రపర్వంగా శ్రీ.శ్రీదేవీ,భూదేవీ సమేత శ్రీసత్యనారాయణస్వామి వారి తిరుకళ్యాణం**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :





భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం గురువారం మనోహరంగా సాగింది. అదేవిధంగా వైశాఖ శుద్ధ ఏకాదశి సందర్భంగా దేవస్థానంలోని బేడా మండపంలో శ్రీ.శ్రీదేవీ,భూదేవి సమేత శ్రీసత్యనారాయణస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా సాగాయి. ఈ సందర్భంగా అర్చకస్వాములు ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# 12వ తేదీన జరిగే ప్రజా ప్రదర్శన ధర్నాను జయప్రదం చేయండి

**-సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం సిరిగుండం, నారాయణరావుపేట, పౌలూరిపేట, లచ్చిగూడెం, భీమవరం గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం పర్యటన చేసిన సందర్భంగా భాగంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం కారం పుల్లయ్య మాట్లాడుతూ... ఈ నెల 12వ తేదీన జరిగే ప్రజా ప్రదర్శన ధర్నాకు వేలాదిగా కదిలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిరిగుండుం గ్రామానికి రోడ్డు, మంచినీళ్ల బోరింగ్, రేషన్ కార్డుల సమస్య పరిష్కరించాలి ఇంకా అనేక మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కాలనీలో అరులైన పేదలకు ఇవ్వాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శాఖ కార్యదర్శి కొమరం వీరాజు, వీరభద్రం, అర్జున్, ప్రసాద్,మడకం రమేష్,మైసయ్య, రవ్వ భీమయ్య, పైకమ్మ, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనగరం గ్రామంలో బడిబాట

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల కేంద్రమైన లక్ష్మీనగరం గ్రామంలో నూతనంగా ప్రారంభించబడిన ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థుల సంఖ్యను (ఎన్‌రోల్మెంట్) పెంచడం కొరకు ఉపాధ్యాయుడు బొడ్డు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ యువత, పెద్దల సహకారంతో బడిబాటను ప్రారంభించడం జరిగింది. ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంనకు ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఎంపీపీ ఎస్ లక్ష్మీనగరం పాఠశాల నందు చేరుటకు ఆసక్తి కనబరచడం సంతోషంగా ఉన్నదని అన్నారు. ఆ విద్యార్థులకు ఉచిత విద్య,ఉచిత యూనిఫామ్,ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ బుక్స్ ,రాగిజావ,రుచికరమైన మధ్యాహ్న భోజనం,క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఒత్తిడి లేని, సహజ సిద్ధమైన విద్యాబోధనలతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి మేము కృషి చేస్తామని తెలిపారు.కావున విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం అందించే పథకాలే కాకుండా ప్రభుత్వం అందించే విద్యను కూడా వారి పిల్లలకు అందించేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ బడిబాట కార్యక్రమంలో వీరేందర్, వెంకట్, అక్బర్, మస్తాన్,వీరాజు, తాతారావు,చింటు తదితరులు పాల్గొన్నారు.

# మద్దుకురి వెంకట్రావుకు బీఆర్ఎస్ నేతల ఘననివాళి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల సీనియర్ రాజకీయ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ మాజీ మహిళా సంఘం అధ్యక్షురాలు మద్దుకురి సంకీర్తి మామయ్య అయిన మద్దుకురి వెంకట్రావు ఇటీవల మరణించారు. కాగా గురువారం లక్ష్మీనగరంలో జరిగిన దశదినకర్మలకు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు మానె రామకృష్ణ హాజరై వెంకట్రావు చిత్రపటానికి పూలు చల్లి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్, కో.కన్వీనర్లు కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి, నాయకులు తునికి కామేష్, దామెర్ల శ్రీనివాసరావు, పార్టీ లీగల్ సెల్ సభ్యుడు కొత్త మల్లేష్, పార్టీ యూత్ కమిటీ కన్వీనర్, కో.కన్వీనర్‌లు లంక శివ, వాగే కిట్టు, బీసీ సెల్ నాయకులు తంత్రపల్లి వెంకటేశ్వరరావు, పార్టీ యూత్ నాయకులు సోడె సురేష్, కుమ్మరికుంట సూర్య, మాజీ సర్పంచ్ భూక్య చందు, పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన బీజేపీ పార్టీ నాయకులు

**కొత్తగూడెం, మే 8 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పేరుకుపోయిన అనేక సమస్య ల మీద బీజేపీ పార్టీ ఐదు నియోజకవర్గ నేతలు కలసి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం నాయకులు మాట్లడుతూ.. ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లో ఈ జిల్లా లో కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ది దారుల లిస్ట్ లో చేర్చిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు నిజమైన అర్హులకు మొండి చేయి చూపినారు.ఇప్పడికైనా జిల్లా కలెక్టర్ గారు ఇందిరమ్మ ఇళ్ళ కమిటీ లు ఎంపిక చేసే లబ్ధిదారుల లిస్ట్ పై పూర్తి దర్యాప్తు చేసి నిజమైన పేదలకే ఇల్లులు మంజూరు చెయ్యాలని అన్నారు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కూడ ప్రజల సమక్షం లోనే జరగాలని అన్నారు.అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో సుమారు రెండు లక్షల ఇరవై వేల మంది రైతులు ఉంటే కేవలం యాభై వేల మంది రైతులకే రుణ మాఫీ అయినది అని ఇంకా మిగిలిన లక్ష ఎనభై వెల మంది రైతులకు తక్షణమే రుణ మాఫీ చెయ్యాలి అన్నారు,రైతు బీమా, రైతు భరోసా ,వ్యవసాయ భూముల పట్టా పహాణి ల సమస్య లు కూడ పరిష్కరించాలని అన్నారు.జిల్లా లోని అన్ని గ్రామ పంచాయితీ లో సర్పంచ్ లు లేని కారణంగా పాలన పూర్తిగా స్తంభించి పోయినది దాని కారణంగా గ్రామాల్లో పారిశుధ్య పనులు అభివృద్ధి పనులు మంచినీటి సమస్య ఇలా అనేక సమస్య లు ఉన్నాయి అని వీటన్నిటి మీద ప్రేత్యేక ద్రుష్టి సారించాలని అన్నారు.రాజీవ్ యువ వికాస పథకం లో సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా చదువుకున్న ప్రతి నిరుద్యోగికి రుణం మంజూరు చెయ్యాలని అన్నారు.జిల్లా లో ఉన్న సీతారామ ప్రాజెక్టు నిర్మాణం లో జరిగిన అవక తోవకల పై విచారణ జరిపించాలని మిగిలిన పనులు వెంటనే చేసి రైతులకు నీళ్ల ఇవ్వాలని అన్నారు మరియు ఈ



మధ్యకాలం లో కురిసిన అకాల వర్షం కారణంగా నష్టపోయిన మామిడి రైతులకు,వరి రైతులకు నష్టంపై అంచన వేసి తక్షణమే నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని అన్నారు.జిల్లా లో ఉన్న పామాయిల్ రైతులకు పహాణి ద్వారా డ్రిప్ సబ్సిడీ ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా మాజీ కన్వీనర్ నాళ్ల సోమసుందర్,ముస్కు శ్రీనివాస రెడ్డి,(మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్),పోడియం బాలరాజు (పినపాక కాంటెస్టెడ్ లీలితి అభ్యర్థి ),తాటిపాముల ఐలయ్య (జిల్లా ప్రధాన కార్యదర్శి) గొట్టెపొల్ల శ్రీనివాస్ (అశ్వారావు పేట నియోజకవర్గ కన్వీనర్),బుడగం రవి (ఖమ్మం పార్లమెంట్ కో కన్వీనర్),యెడ్లపల్లి శ్రీనివాస కుమార్ (మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి),భూక్యా సీతారాం నాయక్ (మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పొనిశెట్టి వెంకటేశ్వర్లు (బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి),దీ రమేష్ బాబు (దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు),దున్నపోతుల రాజు (జిల్లా కౌన్సిల్ మెంబెర్),దాసరి రమేష్,మాదారపు లక్ష్మణ్,తీ వీరన్న ,గుండు రాజు ,సురేందర్ లు పాల్గొన్నారు.

# కోర్టు కానిస్టేబుళ్లతో సమీక్షా సమావేశం

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్**

**- ఎక్కువ కేసులు పరిష్కారం కోసం కృషి చేయండి**

**కొత్తగూడెం, మే 8 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులలో జూన్ 14 న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం తన ఛాంబర్ లో కోర్టు కానిస్టేబుల్స్ తో సమీక్ష సమావేశంను నిర్వహించారు. కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవడం కోసం కృషి చేయాలనీ తెలిపారు. పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్ లో ఉన్న క్రిమినల్ కాంపౌండ్ కేసులను మరియు ఈ పి టి కేసులను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరగా వాటిని పూర్తిచేయాలని దిశా నిర్దేశం చేశారు

# పెహల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళి




**కొత్తగూడెం, మే 8 – ప్రభాతవార్త:**

ప్రహల్లామ్ ఉగ్రవాదికి ప్రతీకారంగా ఆపరేషన్స్ సింధూర్ విజయవంతం అయినా సందర్భంగా కోనేరు సత్యనారాయణ (చిన్ని) ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రహల్లామ్ ఉగ్రవాదికి ప్రతీకారంగా ఆపరేషన్స్ సింధూర్ విజయవంతం అయినా సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీ లో పార్టీలకు అతీతంగా,కులమతాలకు అతీతంగా, వ్యాపారస్తులు,యువకులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ నుండి సూపర్ బజార్ వరకు నిర్వహించడం జరిగింది అనంతరం మానవహారం నిర్వహించి సైనికులు మరియు నేవీ సిబ్బందికి సెల్యూట్ చేయడం జరిగింది. అలాగే ప్రహల్లామ్ ఉగ్రవాదికి అమరులైన విహారి యాత్రికులకు నివాళులు అర్పించడం జరిగింది.

# నూతన దంపతులను ఆశీర్వదించిన కాపు సీతాలక్ష్మీ

**కొత్తగూడెం టౌన్, మే 8 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం నియోజకవర్గం వ్యాప్తంగా గురువారం జరిగిన పలు శుభకార్యాలకు కొత్తగూడెం తాజా మాజీ మునిసిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ హాజరయ్యారు. లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం గ్రామంలో కొలువైన "శ్రీ వాల్మీకి వెంకటేశ్వర స్వామి లక్ష్మీభూదేవి ఉభయ నాంచారుల" ఆలయంలో తిరు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించగా.. ఈ వేడుకలకు హాజరై.. వేద పండితులు నిర్వహించిన సామూహిక వివాహ మహోత్సవం ద్వారా ఒకటైన పాతిక జంటలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కాపు సీతాలక్ష్మీని పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. సామూహిక వివాహం ద్వారా ఏకమైన జంటలకు ఆమె వివాహ ధృవీకరణ పత్రాలను అందజేశారు. కొత్తగూడెం టౌన్ కు చెందిన దామెర ఓమేష్ లలితా దంపతుల కుమార్తె పావని పెళ్లి కుమార్తె వేడుకకు హాజరై పట్టు వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం కొత్తగూడెం కేసిఓఏ క్లబ్లో నిర్వహించిన ఏకు రాయమల్లు



సుమభాను దంపతుల కుమారుడు చరిత్ రాజ్ దుర్గా అనిత వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పాల్వంచ తెలంగాణ ఫంక్షన్ హాల్లో జరిగిన భట్టు మురళి మంజుల దంపతుల కుమార్తె విజయలక్ష్మి వినయ్ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మూడ్ జయరాం, బీఆర్ఎస్ మైనారిటీ సెల్ నాయకుడు ఖాజా భక్షా,పూర్ణచందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఆపరేషన్ సింధూర్ విజయం పట్ల హర్షం: నయీామ్ ఖురేషి

**కొత్తగూడెం టౌన్, మే 8 – ప్రభాతవార్త:**



ఉగ్ర నిర్మూలన లక్ష్యంగా దేశ భద్రత కోసం ప్రాణాలు తెగించి పోరాడుతున్న భారత త్రివిధ దళాలు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, ధైర్య సాహసాలను ఎప్పటికీ మరువలేమని నయిమ్ ఖురేషి పేర్కొన్నారు.కొత్తగూడెం పాత డిపో తన కార్యాలయంలో గురువారం నయిమ్ ఖురేషి మాట్లాడుతూ... కాశ్మీర్ పహాల్గంలోని ఉగ్రదాడిని దేశ ప్రజలు ఐక్యమత్యం తో కలిసికట్టుగా ఖండించారని దేశంలోని ఉగ్రవాదులకు చోటు లేకుండా చేయాలనే ప్రజల ఆకాంక్షను సింధూర్ ఆపరేషన్ భాగంగా ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్ కలిసి విజయవంతం చేసిన సింధూర్ ఆపరేషన్ విజయవంతం అయిన సందర్భంగా నయీామ్ ఖురేషి హర్షం వ్యక్తం చేస్తూ ఆర్మీ లో ప్రస్తుతం వింగ్ కమాండర్ హోదాలో పని చేస్తున్న సోఫియా ఖురేషి తను ఖురేషి కమ్యూనిటీ నుండి కర్నల్ స్థాయిలో దేశ భద్రత ఉన్నత స్థానంలో ఉండటం చాలా గర్వకారణమని పేర్కొన్నారు.

# ఐఎన్‌టీయూసీ కోర్ కమిటీ సమావేశంలో కొత్తగూడెం రీజియన్ నాయకులు...




**రుద్రంపూర్, మే 8 – ప్రభాతవార్త:**

హైదరాబాద్ నారాయణగూడ ఐఎన్టియుసి యూనియన్ ఆఫీసులో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కొత్తగూడెం రీజియన్ నాయకులు పాల్గొన్నారు. గురువారంనాడు హైదరాబాద్ నారాయణగూడ ఐఎన్టీయూసీ ఆఫీస్ కార్యాలయంలో ఐఎన్టీయూసీ కోర్ కమిటీ సమావేశం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎజెండా మే డే రోజు ఇచ్చిన శ్రమశక్తి అవార్డులు పెద్ద మొత్తంగా సింగరేణి నుండి రావడంలో కృషిచేసిన సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు ధన్యవాదా తీర్మానం చేశారు. ప్రాతినిధ్య సంఘంగా ఏర్పడిన తర్వాత ప్రభుత్వంతో కలిసి చేసిన పనులు మరియు భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమాలపై చర్చ, యూనియన్ బలోపేతానికి చేయాల్సిన కార్యచరణ పై చర్చ, పెండింగ్లో ఉన్న హామీలపై ప్రభుత్వంతో జరపాల్సిన చర్చ, మెంబర్షిప్ వసూలు కాకపోతున్న ఏరియాల పై చర్చ, అన్ని బ్రాంచ్ కమిటీల పై చర్చ, అలాగే కొత్తగూడెం ఏరియాలో ఉన్న సమస్యల పై అధినాయకత్వంతో కోర్ కమిటీలో సమావేశంలో మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజ్, సీనియర్ నాయకు లు ఆల్బర్ట్ కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబర్రా వు మణుగూరువైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు,కోర్ కమిటీ నాయకులు అన్ని ఏరియాల నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులకు రెండురోజుల శిక్షణ ప్రారంభం



**కొత్తగూడెం, మే 8 – ప్రభాతవార్త:**
భారత ప్రభుత్వం పరిపాలన సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో, డాక్టర్ మర్రి జనారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ తెలంగాణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమాచార హక్కు మరియు గ్రామ సభ కోసం సామర్థ్య నిర్మాణ కేంద్రం( సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ భాగస్వామ్యంతో ప్రాంతీయ శిక్షణ కేంద్రం ఖమ్మం ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం మొదలైంది. ఈ శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 ప్రకారం గ్రామ సభ యొక్క పాత్ర, మెరుగైన స్థానిక పాలన కోసం ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలనను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం, స్వచ్ఛందంగా సమాచారం వెల్లడించడం ద్వారా పారదర్శకతను ప్రోత్సహించడం, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక బృందాలు, పౌర సమాజ సంస్థలతో సమన్వయంతో గ్రామ సభలను బలోపేతం చేయడం, మహిళాస్నేహపూర్వక గ్రామ పంచాయతీలను ప్రోత్సహించడం, మహిళా సాధికారత మరియు బాలల సంరక్షణకు సంబంధించిన ముఖ్యమైన చట్టాలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడింది. మొదటి రోజు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకతను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, గ్రామ సభ సమాచార హక్కు వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. అలాగే, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలన యొక్క ప్రాముఖ్యత, మహిళా గ్రామ సభలు, గ్రామ సభ నిర్వహణలో పంచాయతీ కార్యదర్శి పాత్ర, వివిధ శాఖలు, స్వయం సహాయక బృందాలు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకోవడానికి అవసరమైన వ్యూహాలపై చర్చించారు. అనంతరం మహిళా గ్రామ సభల ద్వారా మహిళా మరియు శిశుస్నేహపూర్వక గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న చంద్రమోళి జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు అందరూ చిత్తశుద్ధితో శిక్షణ కార్యక్రమం పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భారత సైన్యానికి ప్రభుత్వానికి అండగా ఉంటాం: వాసిరెడ్డి మురళి



**చుంచుపల్లి, మే 8 – ప్రభాతవార్త:**
పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో భారత సైన్యానికి మద్దతు తెలుపుతూ గురువారం విద్యానగర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా ఉగ్రవాద నిర్మూలనకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దేశ భద్రత కు నిదర్శనం అన్నారు. సైన్యం నిర్వహించిన దాడులు దేశం గర్వపడేలా చేశాయన్నారు. ఈ సందర్భంగా భారత సైనికులకు ప్రభుత్వాలకు అండగా ఉంటామని దేశంలో ని ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా అందరం ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. చుంచుపల్లి మండలం నుండి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎటువంటి సహకారాన్ని అయినా అందిస్తామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాస్, సీపీఐ నాయకులు డి. వెంకన్న జి. వీరస్వామి తోట రాజు బండారి మల్లయ్య కృష్ణయ్య చావా శ్రీను పాలమూరు శ్రీనివాసు భూక్యా జనార్దన్ భాగం మాధవరావు రాంజీ కృష్ణయ్య భాగం మహేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# రేపు సేవాలాల్ బంజారా సంఘం జాతీయ అధ్యక్షుడి జిల్లా పర్యటన



**కొత్తగూడెం టౌన్, మే 8 – ప్రభాతవార్త:**
సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్, అజ్మీర రమేష్ జిల్లా గౌరవ అధ్యక్షులు అధ్యక్షతన సేవాలాల్ బంజారా సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం సింగరేణి గెస్ట్ హౌస్ లో నిర్వహించడం జరిగింది. సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ... ఈ నెల 10వ తేదీ శనివారం నాడు సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కొర్ర మోతీలాల్ నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వస్తున్నారని వారి పర్యటనను విజయవంతం చేయాల్సిందిగా సేవాలాల్ బంజారా సంఘం జిల్లా, మండల కమిటీ నాయకులను కోరుతున్నాను అన్నారు. ఆయన పర్యటన రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన లంబాడి ప్రజల యొక్క సమస్యలపై కొత్తగూడెం ఆర్ కే ఫంక్షన్ హాల్‌లో భారీ స్థాయిలో ప్రెస్ మీట్ ఉంటుందని, ఆ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రింటింగ్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వస్తున్నారని ఈ ప్రెస్ మీట్ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘ నాయకులు గిరిజన మేధావులు లంబాడ రాజకీయ నాయకులు మరియు ప్రజలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సునావత్ సునావత్ రాంబాబు నాయక్ రాష్ట్ర కోశాధికారి తేజావత్ రవికుమార్ నాయక్, లావుడియా సత్యనారాయణ నాయక్, రాష్ట్ర కార్యదర్శి బట్టు వీరన్న నాయక్, జిల్లా నాయకులు అలా వత్ గాంధీ నాయక్, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి బోడ శ్రీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరీష్ నాయక్, జిల్లా కార్యదర్శి ధారావత్ నాగరాజు నాయక్ మంగ్యా నాయక్ నాయక్, లావుడియా జేతామ్ నాయక్, సుజాతనగర్ మండల అధ్యక్షుడు భూక్యా బానోతు బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి

**కొత్తగూడెం టౌన్, మే 8 – ప్రభాతవార్త:**



సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ప్రభావిత ప్రాంత పిల్లలు, సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు సిఈఆర్ క్లబ్ ప్రాంగణంలో నీ బాస్కెట్ బాల్ కోర్టులో ఉచిత బాస్కెట్ బాల్ విభాగంలో మే 20 వరకు జరిగే ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా ఈ శిక్షణ శిబిరం సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ బాస్కెట్ బాల్ కోచ్ లు జాన్సన్ డేవిడ్(బాబు) జబ్బర్ లు తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం బాస్కెట్ బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపుకు నన్ను మరియు జబ్బర్ ను కోచ్ లు గా బాధ్యతలు ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ద్వారా బాల బాలికలు ఎంతో విలువైన ఈ వేసవి సెలవులను వృధా చేయకుండా, మానసిక ఉల్లాసానికి, ఉపయోగపడే ఈ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వేసవి శిక్షణా శిబిరం అనుభవజ్ఞులైన కోచ్ ల ద్వారా ప్రతి రోజు ఉదయం 6.00 గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం 5.30 గంటల 7.00 గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీరం దృఢంగా తయారవుతుందన్నారు. బాస్కెట్ బాల్ సమ్మర్ క్యాంప్ కు ప్రస్తుతం 80మంది బాలబాలికలు హాజరవుతున్నారని, ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# వెంగళరావు కాలనీలో బ్రహ్మంగారి భజన మందిరంలో అన్నదానం

**- ప్రారంభించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



**పాల్వంచ టౌన్, మే 8 – ప్రభాతవార్త:**
వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవాల సందర్భంగా పాల్వంచ మున్సిపాలిటీ పరిధి వెంగళరావు కాలనీలోని శ్రీశ్రీశ్రీ మాత గోవిందమాంబ సమేత జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి భజన మందిరంలో గురువారం సుమారు 1000 మంది భక్తులకు అన్నదానం అనంతరం నారాయణ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**- అన్నదానం ఎంతో పవిత్రమైనది కొత్వాల**

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్నదానం కార్యక్రమం ఎంతో పవిత్రమైనది అని అన్నారు. అన్నదానం తొ భాగవత్ సాక్షాత్కారం లభిస్తుందని అన్నారు. భగవంతుని పూజించే ఆరాధించే ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా దానం చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దీగుట్ల వెంకటాచారి, అరిగె గోపికృష్ణ, ముత్యాల బ్రహ్మం, బండారు మురళి, పెద్దోజు సతీష్, తూముల రమేష్, జ్యోస్యోజు శంకరాచారి, బెల్లకొండ సుధాకర్, నాంపల్లి వేణు, జుజ్జురి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు సందు ప్రభాకర్, నందిని తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ ఆవరణలో ఇంకుడు గుంత ఏర్పాటు




**రుద్రంపూర్, మే 8 – ప్రభాతవార్త:**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు అవకాశం ఉన్న ప్రతి బ్యాంక్ బ్రాంచ్ లోనూ ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సత్యనారాయణ అన్నారు. భూగర్భ జలాల పరిరక్షణకు ఈ ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడతాయని, నీటి వనరుల సంరక్షణ భావితరాలకు శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు. ఎస్.బి.ఐ. రుద్రాంపూర్ బ్రాంచ్ లో ఇంకుడు గుంత తవ్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఈశ్వర్ రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, హెచ్.ఆర్. మేనేజర్ రాములు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో భారత సైన్యానికి సంఘీభావం

**కారేపల్లి మే 8 ప్రభాతవార్త :**



ఉగ్రవాదాన్ని అణచాలనే ఉద్దేశంతో భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్ కు సింగరేణి మండల సిపిఎం కమిటీ గురువారం సంఘీభావం తెలిపారు. . ఈ సందర్భంగా సిపిఎం . గురువారం కారేపల్లి బస్టాండ్ సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ ఉగ్రవాదం చాలా ప్రమాదమని మెజారిటీ,మైనారిటీ ఏ ఉగ్రవాదమైన నిర్దాక్షిణ్యంగా అణిచివేయాలని పేర్కొన్నారు. ఎలాంటి జననష్టం, అమాయక పౌరులు మరణించకుండా భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై జరిపిన దాడి అద్భుతమైన దని దీనికి భారత ప్రజలందరూ మద్దతు తెలియజేస్తున్నారని అందుకు సిపిఎం పార్టీ భారత సైన్యానికి అభినందనలు తెలియజేస్తున్నదని వారన్నారు. భారతదేశం మతసామరస్యానికి నిలయమని ఆ మతసామరస్యాన్ని చెడగొట్టే విధంగా ఉగ్రవాదం వ్యవహరిస్తున్నదని భారత ప్రజలు,ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని కోరారు. పాక్ సైన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన భారత పౌరులకు జోహార్లు తెలియజేస్తూ భారత సైన్యానికి రెడ్ సెల్యూట్ తెలియజేస్తున్నామని అన్నారు. ఉగ్రవాదం,మతోన్మాదం అభివృద్ధికి వ్యతిరేకమైనవని అనైక్యతను పెంచి పోషిస్తుందని,ప్రజలను విభజించి ఉన్మాదాన్ని రెచ్చగొట్టి మూఢనమ్మకాలు, అరాచకం ప్రభలేలా చేస్తుందని శాస్త్ర సాంకేతిక రంగాలను అభివృద్ధి చేయడం ద్వారా దీన్ని ఎదుర్కోవాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు అన్ని వర్గాలను సమాన దృష్టితో చూస్తూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు కొండబోయిన నాగేశ్వరరావు మండల కార్యదర్శి కే నరేంద్ర సీనియర్ నాయకులు తలారి దేవప్రకాష్ మండల కమిటీ సభ్యులు ముండ్ల ఏకాంబరం శాఖ కార్యదర్శి అన్నవరపు కృష్ణ, కరకపల్లి రాయమల్లు, ముక్క సీతారాములు, శ్రీరాములు, తిరపయ్య, రాయుడు, శీరీ బందేలి తదితరులు పాల్గొన్నారు.




# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఘన నివాళులు..



**కొణిజర్ల మే 8 ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం కొండ వనమాల సీతారామపురం గ్రామంలో బుధవారం స్వాతంత్ర సమరయోధులు స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ప్రముఖులుపూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించి వారు సేవలను కొనియాడారు. మండలంలోని కొండ వనమాల సీతారామపురం గ్రామంలో ఇటీవల శ్రీ కంఠమహేశ్వర స్వామి నూతన దేవాలయాన్ని ప్రతిష్టించిన విషయం తెలిసిందే.గురువారం దేవాలయ నిర్మాణం జరిగి 16 రోజులు పూర్తయిన సందర్భంగా గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకను జరుపుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గ్రామంలోని కులస్తులందరూ ఐక్యతతో కుటుంబంలోని బంధువులు మిత్రులు స్నేహితుల్లో పుర ప్రముఖులను ఆహ్వానించి ప్రత్యేక పండగ వేడుకగా జరుపుకున్నారు.అనంతరం గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శ్రీ బాలాజీ గ్రూప్ ఆఫ్ సంస్థల చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వత్సవాయి రవితో కలిసి మాజీ మండల పరిషత్ అధ్యక్షులు గోసు మధు పూలమాలలు వేసి ప్రముఖులతో పాటు వారు నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన త్యాగాలు వారు చూపిన బాట తదితర ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా వక్తలువారి సేవలను కొనియాడుతూ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోప్రముఖులు శ్రీ గాలి నారాయణ శ్రీ వెంకట కృష్ణ చారి శ్రీనివాస్ తదితర ప్రముఖులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అందరికి అప్పుడు.. మన ప్రభాకర్ అన్న

## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు..

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*



హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా గురువారం భారీ కేకును కట్ చేసి, పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సుంకరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతుగా చెరగని ముద్ర వేసుకున్న మహోన్నతమైన వ్యక్తి, అందరికి అప్పుడు మన ప్రభాకర్ అన్న అని, ఎన్ఎస్‌యూఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన మహా నాయకుడని, కరీంనగర్ ఎంపిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పార్లమెంట్‌లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడన్నారు. నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్‌స్ప్రే దాడి చేసిన తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ఎంపిలందరిని ఒక తాటిపై తీసుకువచ్చి సోనియాగాంధీని, ప్రతిపక్ష నేత సుష్మ స్వరాజ్‌ని మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడని రమేష్ కొనియాడారు. విద్యార్థి నేతగా అంచలంచెలుగా ఎదిగి నేడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో చురుకైన మంత్రిగా వ్యవహరిస్తున్న గొప్ప నాయకుడని రమేష్ కొనియాడారు. నిరుపేదలకు అండగా నిలుస్తున్న ప్రభాకర్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో కేకు కట్ చేసి తినిపిస్తే, ఆయన తిరిగి తనకు తినిపిస్తూ ప్రేమగా రమేష్ అని అనడం చాలా సంతోషకరమన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, వినోద్‌రెడ్డి, మొలుగూరి సదయ్య, పూదరి రేణుక శివకుమార్, ముద్దమల్ల రవి, పంజాల అజయ్, యండి సజ్జు, వాసాల రామస్వామి, యాట్ల అశోక్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# భారత త్రివిధ దళాలకు మద్దతుగా కామేపల్లిలో మానవహారం

**కామేపల్లి, మే 8 ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన కామేపల్లి లో భారత త్రివిధ దళాలకు మద్దతుగా గురువారం మాన వహారం నిర్వహించారు.పాకి స్తాన్ లో దాగి ఉన్న ఉగ్రవాదు లను మట్టుపెట్టిన భారత త్రివిధ దళాలకు మద్దతుగా చేయి చేయి పట్టుకొని స్థానిక బస్టాండ్ సెంటర్ లో యువకు లు, ఉద్యోగులు, ఉపాధ్యాయు లు,స్థానికులు మానవహారం నిర్వహించారు.ఈ మానవహారం కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, గ్రామ శాఖ అధ్య క్షుడు కన్నమాల రాంబాబు, మండల నాయకులు అజ్మీరా కుమార్,కాంగ్రెస్ యువజన నాయకులు భూక్యా సుమన్ నాయక్,మండల నాయకులు కొర్ర రాములు,బీజేపీ రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్,బాగం రంగారావు, జిల్లా నాయకులు పోలూరి రామ చంద్రయ్య,మండల అధ్యక్షుడు జర్పుల రామారావు, టీడీపి మాజీ మండల అధ్యక్షుడు అజ్మీర హరి నాయక్,మండల నాయకులు వెగ్గలం సత్యనారాయణ చారి, సేవలాల్ దేవాల యం పూజారి ఆంగోత్ రమేష్ ,సాయి బాబ దేవాలయం పూ జారి మొండ్రు పుల్లయ్య స్వా మి,సిపిఎం మండల నాయకు లు బాగం రామారావు,దీవెల రామ నరసయ్య,ఉపాధ్యా యులు ఆంగోత్ రమేష్, బా లాజీ,గణేష్,గ్రామ యువకు లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు నిమ్మరసం పంపిణీ చేసిన బాదావత్ బాబు నాయక్

**కామేపల్లి, మే 8 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం సాతాని గూడెం కు చెందిన కాంగ్రెస్ నాయకులు బాదావత్ బాబు నాయక్ తాళ్లకుంట చెరువు లో ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీలకు కాంగ్రెస్ పార్టీ ఆ ధ్వర్యంలో గురువారం నిమ్మర సం ను పంపిణీ చేశారు.ఎండ వేడికి ఉపశమనానికి నిమ్మర సం పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మంలో నాయకులు మామిడా ల మోహన్ రావు,వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన గింజల నరసింహారెడ్డి, గుజ్జర్లపూడి రాంబాబు



**కామేపల్లి, మే 8 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆరెం రవి బంధువు అరెం చంద్రయ్య తులసిల కుమారుడు భాను ప్రకాష్ వసుంధర వివాహ రిసెప్షన్ కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు గురువారం హాజరయ్యారు.ఈ సందర్భం గా వారు నూతన వధూవరుల కు అక్షింతలు వేసి ఆశీర్వదిం చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ముక్తి సాంబశివరావు,దేవుళ్ళ నాగేశ్వరావు,చల్లగుండ్ల శ్రీనివా సరావు తదితరులు పాల్గొన్నారు.

# డొంక దారి హాంఫట్...

- కబ్జాల బారిన పడిన డొంకదారిని బయటికి తీయండి
- రోడ్డును బయటికి తీయాలని రైతుల వేడుకోలు

**లక్ష్మీదేవిపల్లి, మే 8 – ప్రభాతవార్త:** ఆ డొంక దారి ఇప్పుడు వేసింది కాదు... ఎన్నో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన దారి... రైతులకు ఉపయోగపడేందుకు ఏర్పాటు చేసిన 60 మీటర్ల దారి ఇప్పుడు కనుమరుగవుతోంది. డొంక దారిని కొందరు కావాలని హాంఫట్ చేసేశారు. తమకు ఉపయోగపడే రహదారి వేరొకరికి ఉపయోగం లేదని భావించి ప్రభుత్వ దారి అంటూ అందరూ కబ్జాలు చేసుకోవడంతో ఇప్పుడు ఆ డొంకదారి కనుమరుగయ్యే ప్రమాదం నెలకొందని రైతులు ఆవేదన చెందుతున్నారు. అధికారులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని, డొంక దారికి సంబంధించిన నక్షాలో కూడా 60 మీటర్ల దారి ఉంటే ఇప్పుడు ఎందుకు తగ్గిపోయిందని, మిగిలిన దారి ఎటెళ్లిపోయిందంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు., ఎన్నో ఏళ్లుగా ఉమ్మడి లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీ. ఉమ్మడి చాతకొండ గ్రామపంచాయతీ. పరిధిలో ఉన్న డొంక రోడ్డు.. ఇప్పుడు కమర్షియల్ డొంక రోడ్డు గా మారింది. ఈ డొంక రోడ్డు ఉండడం వలన కొందరికి ఉపయోగముంటుంది. మరికొందరికి ఉపయోగ లేదు.. కానీ ఇప్పుడు ఈ రహదారిపై స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆందోళనలు చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం 40 అడుగులు ఉండాల్సిన ఈ డొంక రోడ్డు పూర్తిగా కబ్జాకు గురైంది. ప్రభుత్వ రహదారి కదా అని ఎవరికివారు రోడ్డును కబ్జా చేసుకుని దర్జాగా ఉన్నారు. మరికొందరు ఈ డొంక రోడ్డు ను అమ్ముకోవడం జరిగింది. అమ్ముకున్న రోడ్డు భూముల్లో ఇంటి నిర్మాణాలు ఇంటి నెంబర్లు సైతం రావడం జరిగింది. ఇక్కడ ఇంకా ప్రభుత్వ అధికారులకు ఎవరికి పట్టనట్టుగా ఇంటి నెంబర్లు సైతం పంచాయతీ అధికారులు ఇవ్వడం జరిగింది. లక్ష్మీదేవి పల్లి లోని మార్కెట్ యార్డ్ పక్కనుండి 60 అడుగుల రోడ్డు ఉంది. ఈ రోడ్డు చాతకొండ గ్రామపంచాయతీ కార్యాలయం వరకు డొంక రోడ్డు ఉండాలి. కానీ ఆ రహదారి పూర్తిగా కబ్జాకు గురైంది.





**- ఉద్దేశపూర్వకంగానే ఈ రహదారిపై కన్నేశారు....?**

ఈ డొంక రహదారి కొందరు రైతులకు ఉపయోగకరంగా ఉన్నప్పటికీ. మరికొందరికి ఈ రహదారి ఏర్పాటు జరగడం వలన అక్కడ అతిపెద్ద వెంచర్ వేసే ఆలోచనలో మరికొందరు ఉన్నట్లుగా స్థానికులు రైతులు పేర్కొంటున్నారు. ఆ వెంచర్ భూములు అమ్ముకోవడం కోసమే ఈ రహదారి కోసం పట్టు పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే తో మాట్లాడి ఈ రహదారి నిర్మాణం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని. అక్కడి రైతులు ఆరోపిస్తున్నారు. ఇందులో భాగంగానే గత కొన్ని రోజుల క్రితం రెవిన్యూ అధికారులు ఈ డొంక రోడ్డు నిర్మాణం కోసము సర్వే చేయడం జరిగింది. ఈ డంకో రోడ్డు నిర్మాణము సర్వే పూర్తి చేయాలంటే లక్ష్మీదేవి పల్లి మార్కెట్ యార్డు నుండి చాతకొండ ఎస్సీ కాలనీ కి వెళ్లే రోడ్డు వరకు సర్వే నిర్వహించి కబ్జాకు గురైన రోడ్డు స్థలాన్ని. అలాగే రోడ్డు స్థలంలో ఇంటి నిర్మాణాలు చేసిన వాటిని కూల్చివేయాలని. ప్రభుత్వ రోడ్డుని అమ్ముకొని లక్షల రూపాయలు ప్రభుత్వ సొమ్మును తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సన్నబియ్యం పథకం దేశానికే ఆదర్శం

-దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకే ఈ సన్నబియ్యం పథకం

-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**భద్రాచలం, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో ఉన్న నిరుపేద లందరికి పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సన్నబియ్యం పథకం ఉగాది నుండి ప్రారంభించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రం రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి భద్రాచలం పట్టణం లోని అయ్యప్ప కాలనీలో ఎస్సీ మాల కులమునకు చెందిన పిట్టల లక్ష్మీకాంతం, బాబురావు కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యంతో తయారుచేసిన వంటకాలను ఆయన చవిచూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం దేశానికే ఆదర్శమని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు చేదోడు మగాదుగా ఉంటుందని అన్నారు. ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు ఈ సన్నబియ్యం పథకం ఎంతో ఉపయోగపడుతుందని, మహిళా ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ కంపెనీ పథకం, వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు వివిధ నూతన వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు చాలా



పేదరికంతో కాలం గడుపుతున్నామని ఉండడానికి సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటున్నామని మంత్రి దృష్టికి తీసుకురాగా ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాలని ఎమ్మెల్యేకు సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఆర్డీవో దామోదర్ రావు మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి యూడైస్ ప్లస్ పోర్టల్‌లో నమోదు అవ్వాల్సిందే

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం, మే 8 – ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి యూ డైస్ ప్లస్ పోర్టల్ నందు కచ్చితంగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం ఐడి ఓసి కార్యాలయం సమావేశం మందిరం నందు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం లో బాలికల కంటే బాలురు వెనుకబడి ఉండటానికి గల కారణాలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ లో కూడా డిజిటల్ ఎడ్యుకేషన్ మరియు ఫేషియల్



అటెండెన్స్ ప్రవేశ పెట్టేలా చూడాలన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో అతిపెద్ద మైదానాలు ఉన్నప్పటికీ ఇంకుడు గుంతల నిర్మాణం జరగడం లేదని, వెంటనే అన్ని కళాశాలల్లో ఎకరాకి ఐదు ఇంకుడు గుంతలు లు నిర్మించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ కళాశాలలో పరీక్షకు హాజరైన సంఖ్యకు, యూ డైస్ ప్లస్‌లో నమోదు కు చాలా తేడాలు ఉన్నాయని, అట్టి కళాశాల ప్రిన్సిపాల్ లను పిలిపించి జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అందరూ ఇక్కడే విద్యార్థులందరినీ యుడైస్ ప్లస్ పోర్టల్ లో నమోదు చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి మరియు కోఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వైరా పోలీస్ సబ్ డివిజన్ నూతన ఏసీపీగా సాదుల సారంగపాణి

-డిజిపి జితేందర్ ఉత్తర్వులు జారీ

**క్రైమ్ ఖమ్మం మే 8 ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లా వైరా పోలీస్ సబ్ డివిజన్ నూతన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా సాదుల సారంగపాణి నియమితులయ్యారు.



తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ గురువారం రాత్రి జారీ చేసిన ఉత్తర్వులో పేర్కొన్నారు. హైదరాబాదులోని తెలంగాణ పోలీస్ అకాడమీ లో డీఎస్పీగా పనిచేస్తున్న సారంగపాణికి కీలకమైన పోస్టింగ్ దక్కింది. ఈ బదిలీలను పరిపాలన అవసరాల నిమిత్తం తీసుకున్నట్లుగా సమాచారం. బదిలీ జరిగిన సంబంధిత అధికారులకు వెంటనే అప్పగింతలు పూర్తి చేసి కొత్త పోస్టింగుల్లో హాజరు కావాలని ఆదేశించినట్లు తెలిసింది. అలాగే నియమితులైన డివిజన్లో రిపోర్ట్ చేసిన తేదీని తెలియజేయాలని ఆ ఉత్తరంలో పేర్కొన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో పదవీ విరమణ చేయనున్న రెహమాన్‌ను హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశిస్తూ డిజిపి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఖమ్మంలోని జిల్లా పోలీస్ కమిషనర్ రేటు కార్యాలయానికి ఈ మేరకు సమాచారం అందినట్లు తెలిసింది.

# రామయ్య సేవలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దంపతులు

**భద్రాచలం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మాధురి దంపతులు పెళ్లిరోజు సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని





దర్శించుకున్నారు. గురువారం స్వామివారి దర్శనానికి వచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులకు అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. వేద పండితులు స్వామివారి సుప్రభాత సేవకు హాజరైన మంత్రికు సుప్రభాత సేవతో పాటు గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చి గోత్రనామాలతో పూజలు చేసి స్వామివారి పట్టు వస్త్రాలు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఐటిసి గెస్ట్ హౌస్ లో పెళ్లి రోజు సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రివర్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకటరావు దంపతులు,ఆర్డీవో దామోదర్ రావు, ఈవో రమాదేవి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే రోగుల యెడల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

**జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన డిప్యూటీ సిఎం**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల యెడల డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటుందని ప్రజలకు అందుబాటులో ఉండాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గురువారం డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహా, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌లతో కలిసి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రిసెప్షన్, హెల్ప్ డెస్క్, ఓల్డేజ్ క్లినిక్, ఐసియూ వార్డు, ఫార్మా విభాగం, ఫిమేల్ వార్డు, ల్యాబ్ లను డిప్యూటీ సీఎం,మంత్రుల బృందం పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల విషయమై ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలించారు. రోగులకు అవసరమైన మందుల స్టాక్ అందుబాటులో ఉన్నాయా, ఎమర్జెన్సీ మందుల స్టాక్ వివరాలను తెలుసు కున్నారు. రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు ఏ విధంగా ఉన్నాయి, పూర్తి స్థాయిలో మందులు ఇస్తున్నారా, ప్రైవేట్ కు ఏమైనా రాస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజు ఔట్ పేషెంట్ సంఖ్య ఎంత ఉంటుంది, ఏ రకమైన వ్యాధిగ్రస్తులు అధికంగా వస్తున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందిస్తున్న ఆహార నాణ్యతను మంత్రులు పరిశీలించారు. ల్యాబ్‌లలో ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయి, ఫలితాలు ఇవ్వడానికి ఎంత సమయం పడుతుంది ఆరా తీశారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది తమ వేతనాలు రెగ్యులర్ గా అందేలా చర్యలు చేపట్టాలని, సేవలను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ, వైద్య ఆరోగ్య శాఖామాత్యులకు వినతిపత్రం అందజేశారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, వైద్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్, టిజి ఎంఐడిసి ఎండి ఫణీందర్ రెడ్డి, ఇఇ ఉమామహేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.బి.కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కిరణ్ కుమార్, వైద్యాధికారులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## నేటి నుంచి సంభాద్రి లక్ష్మీనరసింహస్వామి (గుట్ట) బ్రహ్మోత్సవాలు

**ఖమ్మం కల్చరల్, మే 8, ప్రభాత వార్త:**



స్వయంభు ప్రాచీన దివ్య క్షేత్రమైన ఖమ్మం శ్రీ సంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 9 శుక్రవారం నుండి 13 వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు. శుక్రవారం సాయంత్రం సాయంకాల అర్చన విశ్వకేసిన పూజ పుణ్యావాచనం దీక్ష ధారణ అంకురార్పణ అఖాస్టర్ దీపారాధన ధ్వజపట ప్రత్యక్ష విశేష పూజ బలిహరణం నీరాజన మంత్రపుష్పం పూజలు ఉంటాయని తెలిపారు. 10 న వైశాఖ శుద్ధ త్రయోదశి ఉదయం 5:30 కు మంగళ వాయిద్యం ప్రాతకాల అర్చన పానకాభిషేకం విశేష పూజ బాల భోగ నివేదన సుదర్శన యాగం తదితర పూజలు జరుగుతాయి. 11న శ్రీ నరసింహ జయంతి సుదర్శన యాగం మంత్రపుష్పం గిరి ప్రదక్షణ స్వాతి నక్షత్ర జ్యోతి , నరసింహ సంభవ దర్శనం, 12న కళ్యాణ మహోత్సవం, ఉదయం 9:30 నుండి మూలవిరాట్ కు 108 కలశాల తో అభిషేకాలు , ముత్యాల తలంబ్రాలు ఊరేగింపు రాత్రి ఏడు గంటలకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దివ్య కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. 13న చక్ర స్నానం సుదర్శన యాగం పూర్ణ హాహుతి , ద్వాదశ ప్రదక్షిణలు, ధ్వజాహరోన ఉంజల్ సేవలు వేద ఆశీర్వచన పఠనం నిర్వహిస్తారు. భక్తులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అర్చకులు కోరారు.



## సైన్యం చూపిన ధైర్యం దేశానికి గర్వకారణం

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**
**-ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా సంఘీభావ ర్యాలీ**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**
ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రస్థావరాలపై దాడి చేసి భారత సైన్యం చూపిన ధైర్యం దేశానికే గర్వకారణం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. టీపీసీసీ ఆదేశానుసారం గురువారం నగరంలో భారత్ ఆర్మీకి మద్దతుగా సంజీవరెడ్డి భవనం నుండి అమరవీరుల స్థూపం వరకు శాంతియుత సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ..పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్థాన్ లో దాగిన ఉగ్రమూకలపై రుద్రతాండవమాడి పాకిస్తాన్ గుండెల్లో వణుకు పుట్టించారని అన్నారు . సింధూర్ ఆపరేషన్ విజయవంతంగా ముగించి సుమారు 80 మంది ఉగ్రవాదులను హతమార్చిందని అన్నారు. పాక్ లోని ఉగ్రవాద సంస్థలపై భారత సైన్యం నిర్వహించిన నిర్దేశిత దాడులు యావత్తు దేశ ప్రజలు గర్వపడేలా చేశాయని అన్నారు. ఇలాంటి సమయంలో ప్రతి భారతీయ పౌరుడు భారత సైన్యానికి అండగా నిలబడాలని ఆయన అన్నారు. ఆపరేషన్ సింధూర్ పాల్గొన్న ప్రతి సైనికుడికి అభినందనలు తెలియజేశారు. జై హింద్ జై భరత్ అంటూ నినాదాలు తీశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా ముక్తార్, ఏ ఐ సీ సీ సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, నల్లమల వేంకటేశ్వర్లు, సాధు రమేష్ రెడ్డి, టి పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, కమర్తపు మురళీ, రావూరి సైదుబాబు, గజ్జల లక్ష్మీ వెంకన్న, కొప్పేర సరిత ఉపేందర్, పల్లెబోయిన భారతీచంద్రం, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు హరికానాయుడు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముదుముంతల గంగరాజు యాదవ్, కమతం రామకృష్ణ, వాసిం, మార్కెట్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఫజల్, నగర కాంగ్రెస్ నాయకులు సంపటం నరసింహారావు, మహమూద్, గద్దం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, బొమ్మ ఉదయ్, జెర్రిపోతుల అంజనీ కుమార్, యూసఫ్, చల్లా ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప ,ఊరుకొండ చంద్రిక, సుగుణ, బిక్కసాని స్వరూప, బలుసు లక్ష్మీ, రమాదేవి భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, బచ్చలకూరి, నాగరాజు, యానబోయిన శ్రీశైలం, నూకారపు వేంకటేశ్వరరావు, గడ్డికొప్పుల ఆనందరావు, నాగటి చంద్రం, భాస్కర్, ఆదర్శ నాయుడు, బెజ్జం గంగాధర్, క్రాంతి, కిరణ్, ఆర్ కె, ఇబ్రహీం తదితర నాయకులు పాల్గొన్నారు.







## పోలీసులకు సహకరించండి... నిబంధనలు అధిక్రమించవద్దు

**-జిల్లా కమిషనర్ సునీల్ దత్తు**

**క్రైమ్ ఖమ్మం మే 8 ప్రభాతవార్త :**
తెలంగాణ గురుకుల విద్యాలయాలకు (టిజిఆర్జె సీ సెట్టు) సంబంధించిన పరీక్షలను దృష్టిలో పెట్టుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్తు తెలిపారు, ఈ మేరకు గురువారం కమిషనరేట్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు, 20 25 పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎం ఎస్ ఎస్ అమల్లో ఉంటుంది. పరీక్షల దృష్టిలో పెట్టుకొని పోలీసు లకు సహకరించాలని కోరారు. నిబంధన అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం తీసుకోవడం జరుగుతుంది, ఈనెల 10వ తేదీన కమిషనరేట్ పరిధిలో 27 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురుకు మించి గుంపులు గుంపులుగా ఉండరాదు. ఈ సమయంలో ఎలాంటి సభలు సమావేశాలు ప్రదర్శనలు ప్రచారాలు నిషేధించారు. పరీక్షలు జరుగు పరిసర ప్రాంతాల్లో స్టేషనరీ, జిరాక్స్ దుకాణాలు ఇంటర్నెట్ కేంద్రాలు మూసివేయాల్సి ఉంటుంది. ఆయా కేంద్రాల వద్ద ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు భారతీయ నాగరికత సురక్ష సహిత యాక్టు విధించారు, పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను ముమ్మరం చేయడంతో పాటు నిగాను నియమించి సమాచారం సేకరించి విధంగా ప్రణాళిక బద్ధంగా రూపొందించారు. ఈ నేపథ్యంలో అని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలు పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు పోలీసులు సహకరించాలని తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్లు

**క్రైమ్ ఖమ్మం మే 8 ప్రభాతవార్త :**
ఖమ్మం నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇద్దరు సర్కిల్ ఇన్స్పెక్టర్లు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. వన్ టౌన్ ఇన్స్పెక్టర్గా తాటిపాముల కరుణాకర్ విధుల్లో చేరారు. త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జిల్లెల్ల మాల మోహన్ బాబు ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్తును మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను బహుకరించారు. ఇదిలా ఉండగా ఖమ్మం టాస్క్ ఫోర్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా దోమల రమేష్ కూడా విధుల్లో చేరారు. ఇన్స్పెక్టర్ల బదిలీల నేపథ్యంలో వారందరూ కమిషనర్ కు పుష్ప పుష్పగుచ్చాన్ని అందజేశారు.



## టి.జి.ఆర్.జే.సి. హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోండి

**-తెలంగాణ గురుకుల కళాశాలల జిల్లా కో.ఆర్డినేటర్ రమ**

**ఖమ్మం, విద్యా విభాగం మే 08, ప్రభాత వార్త:**
మే10న నిర్వహించు టి.జి.ఆర్.జే.సి. సెట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్ లను హెచ్‌టీటీపీఎస్://టీజీఆర్‌జేసీసీ.సీజీజీ.జీవోవీ.ఇన్ వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని తెలంగాణ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ బి. రమ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 202526 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి గ్రూపులలో చేరుటకు మే 10న ప్రవేశ పరీక్ష టిజిఆర్.జే.సి. సెట్ జరుగుతుందని, ఈ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్ లను వెబ్సైట్ నుండి అభ్యర్థులు డౌన్లోడ్ చేసుకోవాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 8008118813 నందు సంప్రదించాలని జిల్లా కో ఆర్డినేటర్ రమ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రామాలకు తరలిరండి




మణుగూరు, ప్రభాతవార్త, మే 08 :

పల్లెలే మాపాఠశాలలు, ప్రజలే మాగురువులు అనే నినాదంతో ఈ నెల 6 నుంచి 13వరకు పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ పిలుపులో భాగంగా గ్రామాలకు తరలిరండి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయకార్యదర్శులు మస్తాన్, అజయ్, ప్రణయ్ తెలిపారు. గురువారం మణుగూరు మండలంలోని కొండాపురం, రేగులగండి, తోగ్గూడెం గ్రామాల్లో పీడీఎస్‌యూ రాష్ట్రకమిటీ బృందం పర్యటించి సమస్యలపై సర్వే నిర్వహించారు. ఆదివాసీ గ్రామాల్లో అనేకసమస్యలు ఉన్నాయని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రజాసమస్యలను పట్టించుకోవడంలేదన్నారు. ఆరు గ్యారెంటీలు, 420హామీలతో రాష్ట్రంలో గద్దెనెక్కిన కాంగ్రెస్ అన్నింటినీ తుంగలోతొక్కిందన్నారు. కేంద్రంలోని బీజేపీప్రభుత్వం మతోన్మాద ఫాసిజాన్ని దేశంలో అమలుచేస్తూ ప్రజలమధ్య కులమతాల పేరుతో చిచ్చుపెడుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు మానుకొని ప్రజాసమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్రనాయకులు మహేష్, దుర్గం ప్రణయ్‌కుమార్, రాగిని, అరుణ, కిరణ్, గాంధీ, భాను తదితరులు పాల్గొన్నారు.

# ఊరు వెళ్తున్నారా ! జరభద్రం

## - ఎస్ఐ రాజకుమార్



పినపాక ప్రభాతవార్త, మే 8 :

వేసవి సెలవుల్లో స్వంత ఊరు వదిలి ఇళ్ళకు తాళాలు వేసి విహార యాత్రలకు, పెళ్లిళ్లకు, బంధువుల ఇళ్లకు వెళుతున్నారా అయితే దొంగలుంటారు జాగ్రత్త ఉండాలని, కనీస జాగ్రత్త చర్యలు తీసుకొని ఊరెళ్లడం మంచిదని ఇ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ సూచించారు. సెలవుల్లో యాత్రలు, సొంత గ్రామాలకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు పాటిస్తే దొంగతనాలను నివారించవచ్చున్నారు. వేసవి సెలవుల్లో ఇంటికి తాళం వేసి ఊరెళ్లే ఇళ్లనే దొంగలు లక్ష్యం చేసుకొనే ప్రమాదం ఉందని, తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు చొరబడి విలువైన నగలు, వస్తువులు, డబ్బులు దోచుకు వెళ్లిన సంఘటనలు జరుగుతున్నాయన్నారు. విహారయాత్రలకు, పెళ్లిళ్లకు, ఊరికి వెళ్లే వారు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చి వెళ్తే ఇంటి పరిసర ప్రాంతాల్లో నిఘా పెట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు. ఇ బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్‌ను సమర్ధవంతంగా నిర్వహిస్తూ నిఘాను పటిష్టం చేస్తున్నామన్నారు. దొంగలు తాళం వేసి ఉన్న ఇళ్లను మాత్రమే ఎంచుకుని దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉంటుంది కావున ఇంటి యజమానులు అప్రమత్తంగా ఉంటూ విధిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విహారయాత్రలకు, ఊరికి వెళ్లేటప్పుడు పలు జాగ్రత్తలు పాటించాలని ఇంటికి తాళం వేసి వెళ్లే సమయంలో పక్కింటి వారితో పాటు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విలువైన ఆభరణాలు ఉంటే తమవెంట తీసుకువెళ్లాలని సూచించారు. రాత్రి సమయాల్లో గ్రామాల్లోకి వచ్చే అనుమానిత వ్యక్తులపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అత్యవసర సమయంలో 100 లేదా పోలీస్ స్టేషన్ నెంబర్ కు సమాచారం అందించాలన్నారు. మీరు ప్రయాణించే వివరాలను ఫేస్‌బుక్, వాట్సాప్ లలో పోస్ట్ చేయడం వలన దొంగలకు అవకాశం ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు. నేరాలను అదుపు చేసే నేపథ్యంలో పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# కర్నె తేజసాయికి సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, మే 08 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలు విద్యార్థిని కర్నె సాయితేజ ఇటీవల విడుదలైన పదవతరగతి ఫలితాల్లో 552 మార్కులు సాధించినందుకుగాను ఏరియా తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం(టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు, బంగారి పవన్‌కుమార్, ఇజ్రాయిల్, మునిగెల నాగేశ్వరరావు, మస్తాన్, సేవ, వినయ్‌కుమార్, నరేష్, కళ్యాణ్‌కుమార్, రమేష్, శ్రీనివాస్, రేవన్, రఫీ, కుమారస్వామి, సమర్పన్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు

మణుగూరు, ప్రభాతవార్త, మే 08 :



మణుగూరు మండలంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఫార్మర్ ఐడీ విధానంలో భాగంగా ముమ్మరంగా రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం గనెబోయినగుంపు గ్రామంలో వ్యవసాయశాఖ ఏఈవో లక్ష్మణరావు ఆధ్వర్యంలో రైతులకు డిజిటల్ గుర్తింపుకార్డు ఇచ్చేందుకు రిజిస్ట్రేషన్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రప్రభుత్వం తెచ్చిన ఫార్మర్ ఐడీ విధానంలో ప్రతిరైతుకు డిజిటల్ గుర్తింపుకార్డు జారీచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

# ఇసుక మాఫియాను అరికట్టాలి

## - సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, మే 08 :



ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే ఇసుక మాఫియాను అరికట్టి పర్యావరణాన్ని కాపాడాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఇసుక అక్రమాలు అరికట్టకపోతే కలిసివచ్చే అందరిని కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఇసుకతోపాటు ఇతర ఖనిజాల అక్రమతవ్వకాలు, సరఫరాపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఇసుకతవ్వకాల వలన పర్యావరణానికి ముప్పు ఏర్పడే అవకాశముందని, ఇసుక అక్రమతవ్వకాల వలన తీవ్రనష్టం జరుగుతుందన్నారు. సొసైటీలపేరిట బినామీ కాంట్రాక్టర్లు ఇష్టంవచ్చినట్లు నడిగోదావరిలో ఇసుక తవ్వుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుకతవ్వకాలపై దృష్టిపెట్టాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.




# ఈ నెల 24న సార్వత్రిక సమ్మె

మణుగూరు, ప్రభాతవార్త, మే 08 :



కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో వెంకటేశ్వరరావుకు సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను, కార్పోరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలుచేస్తుందన్నారు. అన్నింటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తసమ్మెను తలపెట్టడం జరిగిందని, సార్వత్రిక సమ్మెలో అన్నివర్గాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ నాయకులు రంగ, సదానందం, వీరన్న, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విరామ బైబిల్ స్కూల్ సంబురాలు

## - బెతెస్త ప్రార్థన మందిరంలో పాస్టర్ కృపాకర్ ఆధ్వర్యంలో అంబరాన్నంటిన విబిఎస్ సంబరాలు

అశ్వాపురం, ప్రభాతవార్త, మే 08 :



మండలం లోని చింతిర్యాల క్రాస్ రోడ్ వద్ద ఉన్న బేతేస్తా ప్రార్థనా మందిరములో పాస్టర్ కృపాకర్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి విరామ బైబిల్ స్కూల్ (విబిఎస్) తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి రోజు సుమారు రెండు వందలకు పైగా చిన్నారులతో పలు సంస్కృతిక కార్యక్రమాలు మరియు దైవిక జ్ఞానం పెంపొందించే బోధనలు, మానసిక ఉత్తేజాన్ని పెంపొందించే స్కిట్లుతో చిన్నారులు అలరించారు. నాలుగు రోజులు చిన్నారులతో బేతెస్తా ప్రార్థన మందిరంలో సంబరాలు ఘనంగా జరిగాయి. జరిగిన నాలుగు రోజులు సుమారుగా 200 పైన చిన్నారులకు, స్నాక్స్, జ్యూసులు, భోజనా సదుపాయాలు అందించి చిన్నారులకు ఎటువంటి లోటు లేకుండా దగ్గరుండి అన్ని సదుపాయాలు పాస్టర్ కృపాకర్ మరియు వారి టీంసభ్యులు దగ్గరుండి అందించారు. చివరి రోజు గురువారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి చిన్నారులకు సర్టిఫికెట్స్, గిఫ్ట్ అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి కారణమైన టీచర్స్ మెర్సీ, రంజిత, శిల్ప, హెలెన్, రత్నశ్రీ, దీపా ఫ్లోరెన్స్ కు పాస్టర్ కృపాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతపురి సతీష్, గొల్లపల్లి నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలకు ఇంటర్వ్యూలు..

ఇల్లందు అర్బన్, మే 8, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం వీసం. కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు గురువారం జియం కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా సి హెచ్ పి ఇంజనీర్ క్రిస్టఫర్ మాట్లాడారు. ఇల్లందు ఏరియా వర్క్ షాప్ నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసురాలికి వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్ని వివరాలు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత వైద్యపరీక్షల కొరకు పంపించిన అనంతరం నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా వర్క్ షాప్ డిజియం నాగరాజు నాయక్, ఏరియా డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి కె. సాయి స్వరూప్, క్లర్క్లు శ్రీనివాస్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కక్షిదారులకు మజ్జిగ పంపిణీ చేసిన జడ్జి..

ఇల్లందు, మే 8, ప్రభాతవార్త:



ఇల్లందు కోర్టు ఆవరణంలో గురువారం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కక్షి దారుల కొరకు ఏర్పాటు చేసిన మజ్జిగ ప్యాకెట్లను ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కక్షిదారుల కోసం బార్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలు ఏర్పాట్లు చేయడం చాలా అభినందనీయమన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే కక్షిదారుల కోసం గత నెల చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం ద్వారా కోర్టుకు వచ్చే వయోవృద్ధులు, పిల్లలు అలసటకు గురికాకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పోలీస్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## తుడుం దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరసింహారావు

ఇల్లందు అర్బన్, మే 8, ప్రభాతవార్త:



అదిలాబాద్ జిల్లాలో కొమరం భీమ్ యుద్ధభూమి జోడేఘాట్లో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలు మూడు రోజులు నిర్వహించడం జరిగింది. ఈ సభలకు ముఖ్య అతిథిగా ప్రారంభోత్సవానికి ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం రావడం జరిగింది రెండవ రోజు సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు రావడం జరిగింది. మూడవరోజు రాష్ట్ర మహాసభల అనంతరం నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ రాష్ట్ర కమిటీ లో నన్ను తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ పదవితో నాకు మరింత బాధ్యత పెరిగింది రాష్ట్రస్థాయిలో ఆదివాసి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ఆదివాసి చట్టాలను హక్కులను కాపాడుతూ జీవో నెంబర్ 3 రూపంలో మరో చట్టం రావాలని పోరాటం చేసే విధంగా1/70 చట్టాన్ని కాపాడే విధంగా నిరంతరం ఆదివాసుల కోసం పోరాటం చేస్తానని తెలియజేస్తున్నాను

## మైనారిటీలకు ఇంటర్వ్యూలు..

ఇల్లందు టౌన్, మే 8, ప్రభాతవార్త:



రాజీవ్ యువ వికాసంలో భాగంగా మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి గురువారం మెప్మా కార్యాలయంలో బ్యాంకర్లు, అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో 350 మంది మైనారిటీలు దరఖాస్తు చేసుకోగా 301 మంది హాజరైనట్లు తెలిపారు. ఆయా బ్యాంకర్లు దరఖాస్తుదారుల ఆధార్ కార్డు, పాన్ కార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, ఏఓ శ్రీనివాస్ రెడ్డి, బ్యాంక్ అధికారులు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లందులో పర్యటించిన సింగరేణి డైరెక్టర్

ఇల్లందు అర్బన్, మే 8, ప్రభాతవార్త:



సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు గురువారం ఇల్లందు ఏరియాలోని కోయగూడెం, జెకె5, ఓసిలలో పర్యటించారు. పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జియం వీసం. కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధిగమించాలన్నారు. బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఏలాంటి ఆటంకాలు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. ఉపరితల గనుల్లో ఎండా తీవ్రత అధికంగా ఉన్నందున ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జియం వీసం. కృష్ణయ్య, కెఓసి పిఓ గోవిందరావు, జెకె ఓసి పిఓ ఎ. కృష్ణ మోహన్ రావు, డిజియం సివిల్ రవికుమార్, మేనేజర్ పూర్ణచందర్, పి. శ్రీనివాస్, పిఇ శివ శంకర్, క్యాలిటీ మేనేజర్ కె. రామదాస్, సర్వే అధికారి నాగేశ్వరరావు, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, సీనియర్ పిఓ వి. అజయ్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్థిక పరిస్థితి భాగలేదంటూ అందాల పోటీలా - ఐద్వా

కారేపల్లి మే 8 ప్రభాతవార్త :

ఆర్థిక పరిస్థితి బాగలేదని ప్రజలకిచ్చిన హామీలు పక్కన పెడుతున్న సీఎం రేవంతర్ రెడ్డి అందాల పోటీలు అవసరంగా కనిపిస్తున్నాయని ఐద్వా కారేపల్లి మండల అధ్యక్షురాలు కొండెబోయిన ఉమావతి విమర్శించారు. శుక్రవారం కారేపల్లి సూరపాక ధనమ్మ ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమావతి మాట్లాడుతూ పెట్టుబడిదారులు తమ స్వాలాభం కోసం మహిళలను ఆట వస్తువులుగా తమ వాణిజ్య ప్రకటనలో చూపుతున్నారన్నారు. దానికి ప్రభుత్వం మద్దతు ఇచ్చి హైదరాబాద్‌ను వేదిక చేయటం విచారకరమన్నారు. తెలంగాణ మహిళ వీరోచిపోరాటం, త్యాగచరిత్ర కు నిదర్శమన్నారు. అలాంటి రాష్ట్రం ను ఆందాల పోటీల పేరుతో అసభ్య ప్రదర్శనలకు నిలయంగా చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో జరిగే అందాల ప్రదర్శన పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఐద్వానాయకురాళ్లు లలిత, లక్ష్మి, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## పనులలో నాణ్యత పాటించాలి

ఇల్లందు టౌన్, మే 8, ప్రభాతవార్త:



మండలంలోని ఇందిరానగర్ పంచాయతీలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మంజూరు చేసిన సిఆర్ఆర్ నిధులు రూ. 30 లక్షలతో సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను గురువారం మాజీ వైస్ యంపిపి మండల రాము పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలన్నారు. ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను విడుదల చేస్తున్నది అన్నారు ఆ నిధులతో శాశ్వత నిర్మాణాలను ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాయం లలిత, ఉప సర్పంచ్ ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, డి. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి: డి.ఎస్.పి

గుండాల, మే 8 ప్రభాతవార్త :



క్రీడలు యువతలో స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయని గెలుపోటములు సహజంగా తీసుకొని ముందుకు సాగాలని ఇల్లందు డిఎస్పి చంద్రభాను అన్నారు. మండల కేంద్రంలో వాలీబాల్ టోర్నమెంట్ ను గురువారం ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్రబాను ప్రారంభించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ క్రీడలు ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు మెంటల్ గా కూడా ఫిట్ గా ఉండేటట్లు చేస్తాయని క్రీడలు మన దైనందిక చర్యల్లో భాగంగా నిర్వహించుకోవాలని ఏజెన్సీ ప్రాంతంలో యువత ఎక్కువగా వాలీబాల్ క్రీడలు ఆడుతారు కాబట్టి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వాలీబాల్ టోర్నమెంట్ ని గుండాల ఆళ్లపల్లి కోమరారం పీఎస్ పరిధిలోని యువత కొరకు గుండాల పోలీసులు ఈ టోర్నమెంటును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. యువత చెడు అలవాట్లకు లోను కాకుండా విద్యతోపాటు క్రీడలపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈరోజు వాలీబాల్ టోర్నమెంట్లో మొత్తం 30 జట్లు పాల్గొన్నాయని తెలిపినారు. గుండాల సీఐ రవీందర్ మాట్లాడుతూ క్రీడల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఆరోగ్యంగా ఉంటారని చెడు అలవాట్లుకు కూడా దూరంగా ఉంటారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గుండాల ఎస్ఐ సైదా రవూఫ్ కొమరారం ఎస్సై పటాన్ నాగుల్ మీరా ఖాన్ మండల వ్యాపారస్తులు, క్రీడాకారులు, ప్రజలు, యువత తదితరులుపాల్గొన్నారు.



# సంకాప్రసాద్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

అశ్వారావుపేట రూరల్, మే 8 ప్రభాతవార్త:



అశ్వారావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్‌ను మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు గురువారం పరామర్శించారు. ఇటీవల మండలంలోని నారాయణపురం సమీపంలో సంకా ప్రసాద్ కారు ప్రమాదానికి గురయ్యారు. దీంతో ఆయన అశ్వారావుపేట సంక ప్రసాద్ నివాసానికి వచ్చి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, పార్టీ పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, కోరుకొండ భోగేశ్వరరావు, తల్లాడ వెంకటేశ్వరరావు, సోమ్లు, నల్లపు చందరరావు, వలీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జరిగే నేరాలపై జీవీమాల్‌లో అవగాహన

కొత్తగూడెం టౌన్, మే 8 – ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మహిళలపై జరిగే నేరాలపై జీవి మాల్ లో పనిచేస్తున్న మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై రమాదేవి మాట్లాడుతూ... మహిళల రక్షణ కొరకు షీ టీం బృందం పనిచేస్తుందని, ఎలాంటి సమయాల్లో అయినా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా మహిళలపై రాగింగ్, ఈవ్ టీజింగ్, ఫాలోయింగ్, కామెంటింగ్, రాంగ్‌కాల్స్, రాంగ్ మెసేజెస్, మిస్ బిహేవింగ్ చేసినా, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వంటి సామజిక మధ్యమాలలో గాని ఇంకేవిదంగా ఇబ్బంది పెట్టినా అలా చేసిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొని మహిళకు న్యాయం జరిగేలా చూస్తూ మరియు మహిళలని ఎవరైనా ఏ విదంగాఅయినా ఇబ్బంది పెట్టినా షీ టీమ్ ని నిర్భయంగా సంప్రదించాలని కోరారు, బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడును అని తెలిపారు,మహిళలు కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ నెం 8712682131కి కాల్ చేయగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ ఐ రమాదేవి, సూపర్ వైజర్ రమేష్,హెడ్ కానిస్టేబుల్ నాగయ్య,కానిస్టేబుల్ రాంబాబు హోంగార్డ్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పంద ఉద్యోగాలకు దరఖాస్తుల చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, మే 8 – ప్రభాతవార్త:

ఒప్పంద ఉద్యోగాలకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ప్రపంచ బ్యాంకు సహకారంతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ర్యాంప్ పథకానికి ఒప్పంద పద్ధతిలో మేనేజర్, సహాయ మేనేజరు పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్, పరిశ్రమల శాఖ జీఎం తిరుపతయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 10వ తేదీలోపు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఐడీఓసి కార్యాలయంలోని పరిశ్రమల శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# మద్దికొండలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

- క్షేత్రస్థాయిలో రైతులకు సాగుపై అవగాహన

అశ్వారావుపేట అర్బన్, మే 8 ప్రభాతవార్త:



రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం గురువారం మండలంలోని మద్దికొండ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 60 మంది రైతులు, మహిళలు, ఉపాధ్యాయులు, యువత, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కాగా రైతులకు ముఖ్యంగా భూసార పరీక్ష, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడడం, నీటిని ఆదా చేయడం, చెట్లను పెంచడం, రసాయనలను భద్రపరచడం పంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పామాయిల్ తోటలను సందర్శించి నీటి, ఎరువుల యాజమాన్యం గురించి క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు. కాగా ముఖ్యమైన అంశాలను ఈ కార్యక్రమంలో చర్చించడం గురించి రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో ఇంకా ఎన్నో చేపట్టాలని వారు ఆశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ఆచార్యులు డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ నీలిమ, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవి శిబిరంలో సీడ్‌బాల్స్ తయారీ

అశ్వారావుపేట రూరల్, మే 8 ప్రభాతవార్త:



అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వేసవి శిక్షణా శిబిరంలో విద్యార్థులకు సీడ్‌బాల్స్ తయారీపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణా శిబిరంలో ప్రధానోపాధ్యాయురాలు పి హరిత ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు సీడ్ బాల్స్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చింత, టేకు, పనస, తునికి, సపోటా వంటి వివిధ రకాల విత్తనాలను సేకరించి వాటితో తయారు చేశారు. వీటిని వర్షాకాలంలో అటవీ అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్ లో కలుపు తీసి పాదులు తవ్వారు. ఈ సందర్భంగా హెచ్ఎం హరిత మాట్లాడుతూ విద్యార్థులలో వ్యవసాయం, అటవీ సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించామని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సామాజిక బాధ్యత పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్, వెంకటేశ్వర్లు, పిఇటి రాజు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ అంతరాయం

దమ్మపేట రూరల్ ,మే 8 ప్రభాతవార్త :

నేడు మల్కారం విద్యుత్ సబ్ స్టేషన్ 33 కెవి ఫీడర్ ఈ రేక్షన్ కారణంగా మల్కారం,గుత్తావారి గూడెం పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగాలు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రకటన ద్వారా తెలిపారు.




# పూసుకుంట రహదారి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మే 8 ప్రభాతవార్త:



మండలంలోని మారుమూల ప్రాంతమైన పూసుకుంటలో నిర్మితమోతున్న బిటి రహదారి పనులను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం పరిశీలించారు. మండలంలోని పూసుకుం టకట్కూరు గిరిజన గ్రామాలను బాహ్య ప్రపంచానికి అనుసంధానం చేయడం కోసం ముమ్మరంగా జరుగుతున్న బిటి రహదారి పనులు పరిశీలించి గుత్తేదారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. పూర్తి నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో రహదారిని పూర్తి చేసి ఈ ప్రాంత వాసులకు ఉపయోగంలోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మాస్‌లైన్ నాయకురాలు ధర్ముల లక్ష్మక్క మృతి

- పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన నాయకులు



అశ్వారావుపేట టౌన్, మే 8 ప్రభాతవార్త:

మండలంలోని నందిపాడు గ్రామానికి చెందిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ గ్రామ సీనియర్ నాయకురాలు కామ్రేడ్ ధర్ముల లక్ష్మక్క గురువారం మరణించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ లక్ష్మక్క పార్థీవదేహంపై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ గోకినపల్లి ప్రభాకర్ ఎర్రజెండాను కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల పైగా ఉద్యమానికి సహకారాన్ని అందించారని కామ్రేడ్ లక్ష్మక్క లేని లోటు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఈ క్రమంలో కామ్రేడ్ అర్జున్, ముత్యాలరావు, కారం భాస్కర్, స్థానిక నాయకులు పాల్గొని లక్ష్మక్కకు ఘనమైన నివాళులు అర్పించారు.

# కామ్రేడ్ మధుసూదన్ రావు సంస్మరణ సభను జయప్రదం చేయండి..

**కొణిజర్ల మే 08 ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) కొనిజర్ల మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ మోతుకూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ తాళ్లపల్లి కృష్ణ ఈనెల 11వ తేదీ ఆదివారం రోజున లాలాపురం గ్రామంలో జరిగే కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు సంస్మరణ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా సంక్రాంతి మధుసూదన్ రావు చిత్రపటానికి సిపి(ఐ)ఎం సీనియర్ నాయకులు కృష్ణయ్య గారు పూలమాల వేసి మండల కమిటీ ఆధ్వర్యంలో సంతాపం తెలియజేసినారు. కామ్రేడ్ కొప్పుల కృష్ణయ్య గారు మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా మధుసూదన్ రావు గారితో ఉద్యమ సహచరుడుగా పనిచేసినటువంటి అనుభవంతో మధుసూదన్ రావు గారు కొనిజర్ల మండలంలో పార్టీని నిర్మించినటువంటి విధానాన్ని గురించి కార్యకర్తలకు తెలియజేసినారు ఆ రోజుల్లో నేడు ఉన్నటువంటి అనేక సౌకర్యాలు లేనప్పటికీ కూడా ప్రతి గ్రామం కూడా మోటార్ సైకిల్ పై వెళ్లి శాఖలు నిర్మించి పార్టీని బలోపేతం చేసేదాని కొరకు పెద్ద ఎత్తున కృషి చేసినారు. నేడు యువత ఆయన ఉద్యమం స్ఫూర్తిని తీసుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు. మన పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అధ్యక్షతన జరిగే సంక్రాంతి మధుసూదన్ రావు సంస్మరణ సభకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బి వి రాఘవులు, పార్టీ కేంద్ర



కమిటీ సభ్యులు కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు మందడపు సాయిబాబు, పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్వెస్లీ, కాంగ్రెస్ నాయకులు ఎంపీ మల్లు రవి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, వామపక్ష జిల్లా ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, పార్టీ మండల కమిటీ సభ్యులు బోయినపల్లి శ్రీనివాసరావు, చింతపల్లి ప్రసాదు బానోత్ హరిచంద్, షేక్ అబ్జల్,లింగాల చిన్నదానయ్య, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ గురు హరి హర మహా క్షేత్రంకు శంకుస్థాపన

## - చంద్రకాళి ప్రసాద్ మాతాజీకి అపూర్వ స్వాగతం

## - ఓంకార నామంతో మారుమోగిన మండల కేంద్రం

**కామేపల్లి, మే 8 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కామేపల్లి లో గురు హరి హర మహా క్షేత్రం (శివాలయం) పునర్నిర్మా ణానికి భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా శంకుస్థాపన గురు వారం జరిగింది.కాళీవనాశ్రమ పీఠాధిపతులు చంద్ర కాళీ ప్రసాద్ మాతాజీ నేతృత్వంలో వేద పండితులు బలగమ్ భార్గ వ శర్మ బృందం వేదమంత్రాలు చదువుతుండగా గ్రామంతో పాటు వివిధ ప్రాంతాల నుండి భారీగా వచ్చిన భక్తులు ఓంకా ర నామం నడుమ ఆలయ కమిటీ అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ దంపతులుచే శంకుస్థా పన మహోత్సవం కన్నుల పం డుగగా జరిగింది.తెల్లవారుజా ము నుండే ఆలయ ప్రాంగణం లో భక్తులతో మండపారాధన, గణపతి పూజ, వాస్తు పూజ హోమం తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించారు.సు మారు 160 సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం శిథిలావస్థకు చేరడంతో దానికి జీర్ణోదారణ జరిపి ఆ స్థానంలో శ్రీ గురు హరి హర క్షేత్రం నామ కరణంతో నూతన దేవాలయ నిర్మాణానికి అంకురార్పణ జరి గింది.ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ గ్రామంలో ఆ ధ్యాత్మిక చింతనతో పాటు సస్యశ్యామలంగా ఉండా లం టే ఆదిదంపతులైన శివపా ర్వతుల ఆదర్శ దంపతులైన సీతారాముల ఆలయాలు ఉండాలని వారిని ఆదర్శంతో మన జీవన సాగించాలని, మహిళలు తమ పిల్లలకు సనాతన ధర్మం తల్లిదండ్రుల ను గౌరవించడం, గురుభక్తి భావాలు చిన్ననాటి నుండే నేర్పించాలని తద్వారా ఉత్తమ పౌరులుగా విలసిల్లుతారని అన్నారు.సుమారు నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించే ఈ ఆధ్యాత్మిక కేంద్రానికి ప్రతి ఒక్కరూ తమవంతుగా సహక రించి నిర్మాణాలు త్వరితగతి గా పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వాస్తు సిద్ధాంతి నాగఫణి శర్మ, అర్చకులు సాయి రామకృష్ణ, నరసింహ శర్మ,ఆలయ కమిటీ సభ్యులు మహంకాళీ రామ నర్సయ్య గుప్తా, దమ్మాలపా టి శివాజీ, కేసాని శేషారావు, కృష్ణమూర్తి, కేశగాని నాగ య్య, నెహ్రూ,వేణుగోపాల్, తిరుప తిరావు,అజ్మీర రాందాస్,అజ్మీ ర హరి నాయక్, జర్పుల రామా



రావు,అంతోటి అచ్చయ్య,సా యికుమార్, రవికుమార్, భూక్యా శ్రీను నాయక్, నాగు బండి హనుమంతరావు,డాక్ట ర్ పూజల శివకృష్ణ,ఆంగోత్ రమేష్, బాలాజీ, మనోజ్ కుమార్, సాయి కుమార్, మేకల నాగేష్, స్వర్ణ కుమార్, గుగ్గల్ల రవి, సాంబశివ రావు, పలువురు గ్రామ పెద్దలు ప్రముఖులు పాల్గొన్నారు.

### మాతాజీ కిఘన స్వాగతం

గురు హరిహర క్షేత్ర శంకుస్థాపనకి విచ్చేసిన కాళీ వనశ్రమ పీఠాధిపతి చంద్ర కాళీ మాతాజీ కి గ్రామ పొలిమేర నుండి మేళతాళాలతో స్వాగ తం పలికారు.ఆలయ ప్రాంగ ణంలో ప్రధాన అర్చకులు, వేద పండితులు కమిటీ అధ్యక్షులు గొట్టు పర్తి శివాజీ బృందం పూ ర్ణకుంభంతో స్వాగతించారు.



# వేలంపాటలతో స్వల్పంగా పెరిగిన ఆదాయం

## - సకాలంలో పాటదారులు పైకం చెల్లించాలి

## - ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఈవో

**కారేపల్లి మే 8 ప్రభాతవార్త :** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో గల కోట మైసమ్మ దేవాలయం నందు గురువారం జరిగిన దుకాణాల సముదాయం, కొబ్బరి చిప్పలు, టెంటు సామాన్లకు సంబంధించి జరిగిన వేలం పాటలతో స్వల్పంగా ఆదాయం పెరిగింది. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం అనిల్ కుమార్ పర్యవేక్షణలో ఈవో వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో వేలంపాటలు నిర్వహించారు. ఒక సంవత్సరంనకు ఆలయంలో కొబ్బరి చిప్పలు కు సంబంధించి గుగులోతు నవీన్ 15,500 రూపాయలకు దక్కించుకున్నారు. అదేవిధంగా దుకాణాల సముదాయాలకు సంబంధించి గతంలో సంవత్సరానికి ఒక దుకాణానికి 21 వేల 800 ఉండగా వేలంపాటలో ఒక్కొక్క షాపుకు 31,800 రూపాయలుగా నిర్ణయించారు. టెంట్ సామాన్ల సరఫరాకు సంబంధించి నిర్వహించిన వేలంలో గుగులోతు దస్రు మూడు లక్షల 15వేల రూపాయలకు హెచ్చు పాట పాడి దక్కించుకున్నారు. గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరం 65 వేల రూపాయల ఆదాయం



65000 పెరగగా దుకాణాల సముదాయానికి నెలకు 3000 రూపాయలు అదనంగా సమకూరనున్నాయి. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఈవో మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొన్న పాటదారులు నిబంధనలకు అనుగుణంగా పైకం సకాలంలో చెల్లించాలన్నారు. లేకపోతే తిరిగి వేలం పాటలు ఉంటాయన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం శాఖ సిబ్బంది పగడాల మోహనకృష్ణ సత్యం తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# విద్యాభివృద్ధి కోసం విశేషంగా కృషి చేసిన శేషభూషణం

## - సంతాప సభలో పలువురు వక్తలు

**తల్లాడ, మే 08, ప్రభాతవార్త**

తల్లాడ మండలంలో విద్యాభివృద్ధితో పాటు రిటైర్డ్ పెన్షనర్ల కోసం దివంగత బాజోజు శేషభూషణం చేసిన కృషి అమోఘం అని పలువురు కొనియాడారు. గురువారం శేషభూషణం సంతాప సభ మండల అధ్యక్షుడు మండేపూడి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ శేషభూషణం సామాన్య కుటుంబంలో జన్మించి, చదువుకున్న తల్లాడ పాఠశాలలోనే విధులు నిర్వహించి, ఏన్కూరు ఎంఈఓగా పనిచేస్తూ పదవీ విరమణ పొందారని గుర్తు చేస్తూ తల్లాడ మండలంలో రిటైర్డ్ పెన్షనర్ల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడ్డారని గుర్తు చేశారు. పెన్సనర్స్ కు ఏ సమస్య వచ్చినా శేషభూషణమే ముందుండి బ్యాంక్ అధికారులతో ఎస్టిఓల అధికారులతో మాట్లాడే వారని గుర్తు చేస్తూ తల్లాడలో పెన్షనర్స్ సంక్షేమం కోసం వారి భాగస్వామ్యంతో శాశ్వత భవనం నిర్మించడంలో ఆయన పాత్ర కీలకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి మాజీ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ కే. రామచంద్రమూర్తి, తల్లాడ పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ వేమిశెట్టి ఉపేందర్‌రావు, దగ్గుల రఘుపతిరెడ్డి, కుంచం రామకృష్ణారావు, కోశాధికారి బీరెడ్డి తిరుపతిరెడ్డి, సుబ్బయ్య, శరత్‌బాబు పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు.

# గ్రేట్ విజన్ క్లబ్ నూతన అధ్యక్షులుగా జాలా పుల్లారావు

**వైరా,మే08,ప్రభాతవార్త:**



వైరా గ్రేట్ విజన్ క్లబ్ 2025-26 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షులుగా జాలా పుల్లారావును ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా జాలా పుల్లారావు, ఉపాధ్యక్షురాలుగా జాలా మహాలక్ష్మి, సెక్రటరీగా గంగవరపు కిషన్‌రాయి, ట్రెజరర్ ఉయ్యూరి రామకృష్ణ, జిఎంటి కోఆర్డినేటర్‌గా కట్టా శేఖర్‌బాబు, జిఎస్టి కోఆర్డినేటర్‌గా మచ్చా రామారావు, జిఈటి కోఆర్డినేటర్‌గా యలమదినద శ్రీనివాసరావు, విఆర్వోగా కొర్లకుంట నాగేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శ్రీకాంత్ తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించి కాపా మురళీకృష్ణ, జిఎస్టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, జోన్ చైర్మన్ వుంద్రు వరలక్ష్మి, జెడ్‌సి(ఈ) చింతోజు నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు తదితరులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

# నేడు కేటీఆర్ మిట్టపల్లి రాక

**తల్లాడ, మే 08, ప్రభాతవార్త**

దివంగత మాజీ డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ మంత్రి కేటీఆర్ వస్తున్నట్లు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి తెలిపారు. విగ్రహావిష్కరణ అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# సత్తుపల్లి నుండి హైదరాబాదు పగలు మూడు ఏసీ బస్సులు...

## - డిప్యూటీ ఆర్ ఎం మల్లయ్య...

సత్తుపల్లి మే 8 ప్రభాతవార్త :



సత్తుపల్లి ఆర్టీసీ డిపో నుండి ప్రతిరోజు పగలు అదనంగా మూడు ఏసీలు బస్సులు హైదరాబాద్కు నడుపుతున్నట్లు ఆర్టీసీ డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఎం మల్లయ్య తెలిపారు. గురువారం కల్లూరు, జూలీ బంజర, సత్తుపల్లి, మందలపల్లి, అశ్వారావుపేట బస్టాండుల ను తనిఖీ చేసిన అనంతరం సత్తుపల్లిలో ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం వేసవిలో పగలు కూడా ఏసీ బస్సులు నడపాలని సంకల్పంతో మూడు బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సత్తుపల్లి నుండి ఉదయం 10 గంటలకు రాజధాని ఏసి బిహెచ్ఇఎల్ వరకు అదేవిధంగా 11:30 గంటలకు సత్తుపల్లి నుండి ఎంజీబీఎస్ రాజధాని ఏసి, మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు ఎంజీబీఎస్ రాజధాని ఏసీలు నడుపుతున్నట్లు ఆయన వివరించారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ప్రయాణికుల సౌకర్యం అన్ని బస్టాండ్లలో చల్లని మంచినీరు అందించేందుకు వాటర్ ఫ్రిజ్ లను ఏర్పాటు చేసినట్లు మల్లయ్యతెలిపారు. అన్నపురెడ్డిపల్లి, పాల్వంచ, కొత్తగూడెం ప్రయాణించి ప్రయాణికుల సౌకర్యం అదనంగా ఒక షెడ్డు ని ఏర్పాటు చేసి ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి , అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సిలువేరు సాహితి , అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# గీత మందిరంలో పుష్పయాగం..

సత్తుపల్లి మే 8 ప్రభాతవార్త :



సత్తుపల్లి పట్టణంలో ఏం చేసి అన్న గీతా మందిరం లో శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత పార్థసారధి స్వామి వారి పుష్పయాగం అర్చక స్వామి వారి ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు ట్రస్ట్ చైర్మన్ కొత్తూరు రాజేశ్వరరావు, నిర్వాహక కమిటీ చైర్మన్ యేపూరు పురుషోత్తం, ట్రస్ట్ కార్యదర్శి గుడివాడ చక్రధర్, దాసరి రాఘవయ్య,నాగుబండి భాస్కర రావు, బాలాజీ రావు, గంధం రవీందర్,విజయ, శిరీష, రత్నకుమారి,వనమా లక్ష్మి, సత్యవతి,పుష్పావతి,కోటేశ్వరి,సంధ్య,సీత, తదితర భక్తులు పాల్గొని కళ్యాణోత్సవం వీక్షించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# నరుకుల్ల వివాహ వేడుకలుకు హాజరైన మంత్రి తుమ్మల..

సత్తుపల్లి మే 8 ప్రభాతవార్త :



సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నరుకుల్లా అప్పారావు రాజేశ్వరి దంపతుల కుమారుడు జ్ఞాన దీప్ వధువు హాసిని వివాహ వేడుక కు రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సత్తుపల్లి పట్టణంలోని మెట్ట ఆంజనేయస్వామి ఆలయం సమీపంలోని రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ లో గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగిన నరుకుల్ల వారి వివాహ వేడుకలకు మంత్రి తుమ్మల హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ప్రముఖ ఆర్యవైశ్య సంఘం నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు మదర్ తెరెసా ఇంజనీరింగ్ కళాశాల ఎండి చలసాని సాంబశివరావు చల్లగొల్ల నరసింహారావు ల తోపాటు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

# మంత్రులను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట...

## - నియోజకవర్గ సమస్యలు మంత్రులకి వివరించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి మే 8 ప్రభాతవార్త :



సత్తుపల్లి నియోజకవర్గంలో పలు సమస్యలను ఖమ్మం వచ్చిన రాష్ట్ర మంత్రి లను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు గురువారం కలుసుకొని వినతి పత్రం అందించారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమార్క రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనరసింహ, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను సత్తుపల్లి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు పలు సమస్యలు పై వివరించి, వినతిపత్రం ను శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందించారు. ముఖ్యం గా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ తో కల్లూరు, పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో డయాలసిస్ సెంటర్ లు ఏర్పాటు చెయ్యాలి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి కోరారు. త్వరలో సత్తుపల్లి పట్టణం లో ప్రారంభించనున్న సత్తుపల్లి నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవం గురించి మంత్రికి ఆమె వివరించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజుముల్లాన్ జిల్లా అధికారులు, సహచర శాసనసభ్యులు పాల్గొన్నారు.

# నేడు సత్తుపల్లిలో మంత్రి తుమ్మల పర్యటన..

సత్తుపల్లి మే 8 ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేతల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు శుక్రవారం సత్తుపల్లి మండలంలో పర్యటించనున్నట్లు మంత్రి వ్యక్తిగత సహాయకుడు గురువారం పత్రికలకు విడుదల చేశారు. సత్తుపల్లి మండల పరిధిలోని యాతాలకుంట గ్రామంలో సీతారామ ప్రాజెక్టు టన్నల్ నిర్మాణం ప్రదేశాన్ని మంత్రి తుమ్మల సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు అశ్వారావుపేట సత్తుపల్లి నియోజకవర్గం రైతాంగానికి సాగునీరు అందించే సంకల్పంతో నిర్మిస్తున్న ఈ పనులను శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల 30 నిమిషాలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరావు సీతారామ ప్రాజెక్టుపై రివ్యూ మీటింగ్ నిర్వహించనున్నారు. తనకున్న ఏకైక రాజకీయ లక్ష్యం తనకు రాజకీయ జన్మనిచ్చిన ఖమ్మం జిల్లాతో పాటు సత్తుపల్లి నియోజకవర్గానికి గోదావరి జలాలను తీసుకురావటమే లక్ష్యంగా ఉన్న మంత్రి తుమ్మల నేడు కీలక రివ్యూ మీటింగు చేయనున్నారు.

# ఈనెల చివరి కల్లా కొనుగోలు పూర్తి చేస్తాం

కల్లూరు, మే 08, ప్రభాతవార్త :



ఈనెల చివరి కల్లా ధాన్యం కొనుగోళ్ల పూర్తి చేస్తామని ఆర్డిఓ రాజేంద్ర తెలిపారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని వేంసూరు, సత్తుపల్లి, కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, మండలాల్లో ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని ఆర్డిఓ పేర్కొన్నారు. తహసీల్దార్ ల తో డీసీఎంఎస్ ఐకెపి పిఎసిఎస్ లు ద్వారా సమీక్షలు నిర్వహించి కొనుగోళ్ల పూర్తి చేస్తామని ఆర్డీవో వివరించారు. రైతులు సమన్వయంతో ఎలాంటి ఆందోళన గురి కావద్దని ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు.




# యాదవులు విద్య, ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలి

## - తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్

పెనుబల్లి, మే 08, ప్రభాతవార్త:



యాదవులు విద్య, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో సమగ్ర అభివృద్ధిని సాధించాలన్నది తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక ప్రధాన లక్ష్యమని తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ అన్నారు. లక్ష్య టాలెంట్ స్కూల్ లో విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు చెక్కిలాల మోహన్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విద్యావంతుల అవగాహన తరగతులలో ముఖ్య అతిథిగా చలకాని వెంకట్ మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని, అన్ని రంగాలలో యాదవులు ముందు ఉండాలన్నారు. నిరుపేద యాదవ విద్యార్థుల చదువు కోసం కూడా సంఘం ఆధ్వర్యంలో ఆర్థికంగా సహాయం చేయాలన్నారు. ఓట్లు మావి.. సీట్లు మీవా అనే నినాదంతో మన జనాభా ప్రకారం మనకు వాటా వచ్చేలా డిమాండ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా చెక్కిలాల మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అప్పుడే అన్ని రంగాల్లో ముందుటారన్నారు. విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సీతారాములు యాదవ్ మాట్లాడుతూ యాదవ్ జాతి మొత్తం కూడా ఐక్యంగా ఉండాలని సమాజంలో మంచి గుర్తింపు పొందాలని, యాదవుల కోసం తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ , వసల శ్రీనివాసరావు, కట్టబోయిన మోహన్ రావు, కర్రి కుటుంబరావు, గుమ్మా రోశయ్య యాదవ్, మహిళా అధ్యక్షురాలు ఇందుమతి యాదవ్, గోస్ వీరభద్రరావు, కొప్పుల రంగారావు ,కర్రీ వెంకటేశ్వర్లు, కొప్పుల గోవిందరావు ,గాయం తిరుపతిరావు, టేకులపల్లి గోపి, వర్దనబోయిన నాగేశ్వరావు, లక్ష్య టాలెంట్ స్కూల్ అధినేత పాలగాని ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్నయాసా శ్రీకాంత్

కల్లూరు, మే 08, ప్రభాతవార్త :

రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాధురి పెళ్లిరోజు సందర్భంగా ఆ ఆదర్శ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కల్లూరుకు చెందిన మండల కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్ వేసవిలో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి సాంత్వన కలిగించాలి అనే సంకల్పంతో గురువారం కల్లూరు బస్టాండ్ లో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసి తమ దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికుల తరపున, కల్లూరు మండల ప్రజల తరపున, టీం సత్తుపల్లి తరపున పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాధురి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మజ్జిగ పంపిణీ దాతలు యాసా శ్రీకాంత్ కు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు.



# ఫోటో స్టూడియోను ప్రారంభించిన ఎమ్మెల్యే

**చుంచుపల్లి, మే 8- ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మున్సిపాలిటీ, 14 వ వార్డ్ బాబుక్యాంప్ గవర్నమెంట్ స్కూల్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఆర్‌జే కిడ్స్ ఫోటో స్టూడియోని స్థానిక శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు గురువారం ప్రారంభించారు. ఫోటో స్టూడియో ఓనర్ రాజు కోరిని ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాబీర్ పాషా, భద్రాద్రి జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు దుర్గారాసి వెంకన్న, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, బాబుక్యాంపు మాజీ ఉపసర్పంచ్ పోలమూరి శ్రీనివాస్, ఎన్‌కే నగర్ మాజీ సర్పంచ్ రాంజీ , ఎన్‌కే నగర్ మాజీ ఉపసర్పంచ్ యాండ్ర మహేష్, చుంచుపల్లి మండల కౌన్సిల్ సభ్యులు ఎండీ బాబ్జి, 14 వ వార్డ్ సిపిఐ యూత్ సభ్యులు మద్దెల రాము, రవి కిరణ్, డీవీకే యూత్ సభ్యులు జోగా అమ్ములు, లక్కా మోళి (డింపు), ముషు, జీషన్, కౌశిక్, బాబుక్యాంప్ క్యాంపర్స్ యూత్, క్యాంపు ప్రజలు పాల్గొనడం జరిగింది.



## పెనుబల్లి సిహెచ్‌సికు సోలార్ లైట్లు

**పెనుబల్లి, మే 08, ప్రభాతవార్త:**




సత్తుపల్లి శాసనసభ సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి సూచనల మేరకు సింగరేణి యాజమాన్యం, ప్రాజెక్ట ఆఫీసర్ జె.వి.ఆర్.ఓ.సి సత్తుపల్లి ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్ వెంటనే స్పందించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పెనుబల్లికి ఆరు సోలార్ లైట్లు అందజేయడం జరిగింది. ఇట్టి విషయం నందు గిరిజన హాస్పిటల్ అయిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పెనుబల్లికి సింగరేణి యాజమాన్యం వారు అందించిన సహాయ సహకారాలకు హాస్పటల్ సిబ్బంది, వైద్యాధికారి ఎన్ కిరణ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## అధికారులతో డిప్యూటీ సీఈఓ సమీక్ష సమావేశం

**కారేపల్లి మే 8 ప్రభాతవార్త :**

ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఖమ్మం డిప్యూటీ సీఈవో శిరీష సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా రాజీవ్ వికాసం విషయమై అధికారులతో మాట్లాడి వేగవంతంగా పూర్తిచేయాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూడాలన్నారు. అదేవిధంగా వరద నీరు భూమిలోకి ఇంకిపోయేలా అవసరం ప్రదేశాల్లో ఇంకుడు గుంటలు ఉండేలా పరిశీలించాలని సూచించారు గ్రామాల్లో కాలువలు నీరు పారే ప్రాంతాల్లో పెద్ద ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. అదేవిధంగా పంచాయతీలలో మరుగుదొడ్లు లేనివారికి ప్రతిపాదనలను తయారు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సురేందర్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం



**నేలకొండపల్లి, మే 8 ప్రభాతవార్తః**

కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన కాసాని సైదులు, తిరుపతమ్మ దంపతుల కుమార్తె వివాహంను పురస్కరించుకుని గురువారం ఖమ్మం రూరల్ మండలం లోని బారుగూడెంలో జరుగుతున్న వివాహ మహోత్సవంకు నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బెల్లం వేణు హాజరై నూతన వధూవరులు అనూష, వీరబాబుగౌడ్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గొలుసు రవి, ఎండి వాజిద్, పగిడిమర్రి అజయ్, చావా వంశి, సోషల్‌మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు. అలాగే, పలు వివాహ కార్యక్రమాలకు వారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# వర్గీకరణ విజయోత్సవ సభ విజయవంతం చేయండి

**- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి**

**కూసుమంచి, మే 8 (ప్రభాతవార్త) :**




ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి కీలక వ్యాఖ్యలు చేశారు. కూసుమంచి మండలకేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ.. 30 సంవత్సరాల మాదిగల నిర్విరామ పోరాట ఫలితంగా మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి వల్ల మాదిగలకు న్యాయం జరుగుతుంటే.. ఆంధ్రప్రదేశ్‌లో మందకృష్ణ వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. రోస్టర్ పాయింట్ 6 శాతం కాకుండా 7 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మందకృష్ణ మాదిగ కృషి చేయాలని సూచించారు. త్వరలో నిర్వహించనున్న వర్గీకరణ విజయోత్సవ సభకు ప్రతి ఇంటి నుండి ఒకరు వచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలలో వర్గీకరణ జీవో వచ్చిన తర్వాత, తెలంగాణలో కూడా జిల్లాల వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని పిడమర్తి రవి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవితో పాటు, బొక్కలగడ్డ సోమచంద్రశేఖర్, నక్క మహేష్, యూత్ జేఏసీ ప్రెసిడెంట్ మీసాల మహేష్, మాదిగ జేఏసీ అసెంబ్లీ ఇంచార్జ్ పాల్వ విజయ్, తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర టిడిపి బిసిసెల్ ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు పరామర్శ



**నేలకొండపల్లి, మే 8 ప్రభాతవార్తః**

చెరువుమాధారం గ్రామ టిడిపి అధ్యక్షుడు సీతారాములు మాతృవియోగంకు గురైనారు. సీతారాములు మాతృమూర్తి లక్ష్మీ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెల్సిన వెంటనే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు వెళ్ళి మృతురాలు లక్ష్మీ భౌతికకాయం పై టిడిపి జండాను కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు లక్ష్మీ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిడిపి ఉపాధ్యక్షుడు గుండు శ్రీనివాసరావు, భైరవునిపల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడు పొదిల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి బాలిన మల్లయ్య, నాయకులు పెద్దపాక శ్రీను, మాతంగి శ్రీను తదితరులు పాల్గొని మృతురాలు లక్ష్మీ భౌతికకాయం వద్ద నివాళులు అర్పించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి



**నేలకొండపల్లి, మే 8 ప్రభాతవార్తః**

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పలు వివాహ మహోత్సవాలకు హాజరౌ నూతన వధూవరులను ఆశీర్వదించారు. సూర్యాపేట జిల్లా కోదాడలోని ఒక ఫంక్షన్‌హాల్ నందు జరుగుతున్న బోదులబండ గ్రామంకు చెందిన కాంగ్రెస్ నాయకుడు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి డైరక్టర్ మీసా నాగేశ్వరరావు, భాగ్యశ్రీ దంపతుల కుమార్తె వివాహ మహోత్సవంకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై నూతన వధూవరులు ప్రవీణ, రవితేజ దంపతులను ఆశీర్వదించారు. అంతకు ముందు ఆచార్లగూడెం గ్రామంకు చెందిన లిక్కి పెద్దమద్దయ్య, సుజాతల కుమారుడు వివాహ మహోత్సవంకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై నూతన వధూవరులు కోటేశ్వరరావు, ఉమారాణిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, మీసా ముత్తయ్య, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మైసా శంకర్, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, కట్టెకోల నాగేశ్వరరావు, కట్టెకోల సుధాకర్, అనంతు కాశయ్య, కుక్కల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఆసుపత్రిని మరింత ఆధునీకరిస్తాం - ప్రతిపాదనలు పంపండి

**పేదలకు మెరుగైన వైద్యసేవలు అందాలి**

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క,**

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:-





పేదల ముంగిటకు వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అందుకు అవసరమైన ఆధునాతన సౌకర్యాలు కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపాలని మంత్రుల బృందం జిల్లా అధికారులను కోరింది. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినాతో కలిసి గురువారం ఖమ్మంలోని జిల్లా కలెక్టరేట్‌సమావేశ మందిరంలో వైద్యఆరోగ్యశాఖ పనితీరుపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ ఎన్నికోట్లు ఖర్చు అయినా జిల్లాలోని పేద,మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అందుకు తగినట్టుగా ప్రతిపాదనలు పూర్తి స్థాయిలో తయారు చేసి అందజేయాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ అప్‌గ్రేడ్ చేసిన ఆస్పత్రిలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.షెడ్యూల్ ట్రైబ్‌ఏరియాలో 2 అంబులెన్స్ సౌకర్యాలు ఉండాలని చెప్పారు.సబ్ సెంటర్ నుంచి ఆరోగ్య కేంద్రం వరకు ఎంత సమయంలో చేరుకుంటున్నామో నివేదిక అందిస్తే దాని ప్రకారం అంబులెన్స్‌లు మంజూరు చేస్తామని అలాగే మొబైల్ ఎన్‌సిడి సెంటర్‌లను కూడా మంజూరు చేస్తామని రానున్న కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాదుల నివారణకు పకడ్బందీ



చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం వైద్య కళాశాలలో ఉన్న 100 సీట్లను 150 వరకు పెంచుకునేందుకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని 600 పడకలకు విస్తరణ దిశగా చర్యలు తీసుకోవాలని, జనరల్ ఆసుపత్రి వద్ద అందుబాటులో ఉన్న స్థలం, ఆసుపత్రి ఓ.పి., ఐ.పి. వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు బ్రాండింగ్ కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్, రిసెప్షన్, ఆర్వో ప్లాంట్ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. జనరల్ ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు తప్పనిసరిగా ఉండాలని, ఉమ్మడి జిల్లాల ఆసుపత్రులకు తప్పనిసరిగా ఎం.ఆర్.ఐ.ఉండాలని అన్నారు. ఆర్గన్ రిట్రీవల్ సెంటర్ ఖమ్మంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. వాస్కులర్ సెంటర్‌కు కావలసిన అదనపు సౌకర్యాలు మంజూరు జరుగుతుందని అన్నారు. డయాలసిస్ సౌకర్యాన్ని మరింత విస్తరించాలని అన్నారు. వైద్య కళాశాలలో బాయ్స్ హాస్టల్, అంతర్గత రోడ్డు, కాంపౌండ్ వాల్, స్టాఫ్ క్వార్టర్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో మంత్రి చర్చించి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. గర్ల్స్ హాస్టల్ కు అవసరమైతే అదనపు భవనం తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అవసరమైన టీచింగ్ స్టాఫ్ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాకు వచ్చే వైద్య పరికరాల నిర్వహణ పకడ్బందిగా ఉండాలని అన్నారు. వైద్య కళాశాలకు అత్యవసరంగా కావలసిన బస్సులను వెంటనే మంజూరు చేస్తామని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చేసిన సమీక్ష అనుగుణంగా నివేదికలు పంపాలని అన్నారు. వైద్య శాఖ మరింత సమర్థవంతంగా పని చేయాలని, పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద అదనపు ఫ్లోర్ నిర్మాణానికి 12 కోట్లు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి కోటి రూపాయల అంచనాలతో ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. వైద్య కళాశాల వద్ద బాయ్స్ హాస్టల్, కాంపౌండ్ వాల్, అంతర్గత రోడ్లు, 2 బస్సులు,



రెండు 108 సర్వీసులు, 4 పి.హెచ్.సి. ల వద్ద 102 సర్వీస్ ల అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.12 సబ్ సెంటర్ భవనాల పున:నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. ఖమ్మం జి ల్లాలో అత్యవసరంగా ఎం.పి.హెచ్.ఏ. (ఎం)లు, రేడియాలజిస్ట్ , ఫార్మాసిస్టు, గైనకాలజిస్ట్ అవసరం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో నూతన బస్తీ దవాఖానా అవసరం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో గతంతో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య శ్రీ ద్వారా చేసే వైద్య చికిత్సలు 3 రెట్లు పెరిగాయని, పాలేరు, సత్తుపల్లికి మంజూరు చేసిన నర్సింగ్ కళాశాలలో స్టాఫ్ కోసం సవరించిన జిఓ విడుదల చేయాలని కోరారు.పాలేరు నర్సింగ్ కళాశాల భవనం 85 శాతం పూర్తయిందని అన్నారు.నర్సింగ్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్, బయోమెట్రిక్ అటెండెన్స్, బెడ్ దగ్గర వైద్యులు సరైన సమయం ఉండేలా చూస్తున్నామని అన్నారు. సీనియర్ సిటిజన్ కోసం ప్రత్యేకంగా సేవలు అందిస్తున్నామని అన్నారు. బ్రెస్ట్ మిల్క్ సెంటర్ సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ,



పి.శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు, రాజేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజేశ్వర రావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, డిసిహెచ్‌ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# గిరిజనానికి ఆర్అండ్‌బి వెన్నుపోటు

**పూసుగుంట రహదారి నిర్మాణంలో తెంపరి తనం**

**లేక లేక వచ్చిన మంజూరు**

**గ్రావెల్‌కి బదులుగా సీతారామా కాలువల మట్టి**

**ఇరిగేషన్‌కి డబ్బులు కట్టారట**

**అంటే నాణ్యమైన మట్టి అవసరం లేదా**

**రూ.12కోట్ల నిధులతో నాసిరకం పనులు**

**ఏ సరుకైనా ఫర్వాలేదంటున్న ఇంజనీర్లు**

**హుటాహుటిన తనిఖీ చేసిన ఎంఎల్ఏ జారె**

**పనికిమాలిన పనులను సహించబోనని హెచ్చరిక**

అశ్వారావుపేట-ప్రభాతవార్త



అదేంటో అర్థంకాదుగానీ.,పూసుగుంట పరిసర మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యాన్ని అందించడానికి ప్రతీదీ ఆటంకమే అవుతున్నది. రెండు దశాబ్దాల కాలానికి పైగా.,ఈ ప్రయత్నాలు ఓ కొలిక్కి రావడంలేదు. సరే..అటవీ అనుమతులైతే సంపూర్ణంగా లేవు..రావు కూడా అది వేరే విషయం. అవన్నీ పెట్టుకుంటే ఆదివాసీలకు మౌలిక సదుపాయాలు అందించడం కష్టమవుతుంది. కాబట్టి ఆ ప్రస్తావనలను పక్కన పెట్టేద్దాం. ఏదో ఇన్నాళ్ళకు రథం కదులుతున్నది అదే సంతోషం. ఐతే ఈ మార్గంలో రూ.12 కోట్ల అంచనాలతో ఇప్పుడు 6 కిలోమీటర్ల రోడ్ నిర్మాణం జరుగుతున్నది. దీని విషయంలో నాణ్యత పాటించాలా వద్దా ? ఆర్అండ్‌బి అధికార్ల సొంత ఆస్థుల్ని కరిగించేమీ ఈ పనులు చేయడం లేదు కదా ? సర్కార్ సొమ్ములు. పదికాలాల పాటు ఈ అమాయక గిరిజన రవాణా ప్రయాణ సదుపాయాలు సురక్షితంగా ఉండాలంటే క్వాలిటీ ఉండాలా వద్దా. ఇప్పుడు ఇక్కడ ఇదే ఆరోపణలు కొందరు స్థానిక గిరిజనులనుంచే వెల్లువెత్తుతున్నాయి. తమ పేర్లు వెల్లడించేందుకు ఇష్టపడని కొందరు గురువారం ప్రభాతవార్త ప్రతినిధుల వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేం రోడ్డండీ ఇలా వేస్తే ఇది ఎన్నాళ్ళు ఆగుతుందంటూ పెదవి విరిచారు. వాళ్ళు అన్నారని కాదుగానీ.,పరిస్థితులను గమనిస్తే ఆర్అండ్‌బి వాళ్ళ తెంపరితనం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది. ఇప్పటికే గిరిజన ఎంఎల్ఏ పట్ల కొంటెగా వ్యవహరించి నేరుగా ఆయనతోనే చీవాట్లు తిన్న సంఘటన మరచిపోకముందే.,నాణ్యత విషయంలో ఏమాత్రం బాధ్యత లేకుండా ఉన్నదానిపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అవేంటో చూద్దాం.

**-ఎర్త్ వర్క్‌కి సీతారామా లిఫ్ట్ కాలువల మట్టి**

ఎర్త్‌వర్క్‌కి చుట్టుపక్కల ఇప్పటికే తవ్వేసి పెట్టిన సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ కాలువల మట్టిని యదేచ్ఛగా ఈ రూ.12కోట్ల విలువైన ప్రజాహిత పనికి వాడేస్తున్నా ఆర్అండ్‌బి కళ్ళే కాదు..ముక్కూ చెవులూ కూడా మూసేసుకోవడం విమర్శలకు తావిస్తున్నది. నిజానికి ఎస్టిమేషన్‌లో "గ్రావెల్" ని వినియోగించాలని స్పెసిఫై చేశారు. ఏ రహదారి నిర్మాణానికైనా ఇదే పద్ధతి ఉంటుంది. ఎందుకంటే అందుకు సాంకేతిక కారణాలనేకం ఉన్నాయి. అవేంటో కూడా చర్చిద్దాం. సాధారణంగా లెయర్స్ లేదా సబ్ లేయర్స్ వేసేప్పుడు విధిగా "రెడ్ గ్రావెల్" వాడాలని సాంకేతికంగానే చెబుతారు. ఎస్టిమేషన్‌లోనూ అదే ఉంటుంది. ఎందుకంటే ఆర్డినరీ సాయిల్(సాధారణ మట్టి) కి దీనికీ అనేక వ్యత్యాసాలుంటాయి. గ్రావెల్ అన్నిరకాలుగా పటిష్ఠంగా ఉంటుంది. పగుళ్ల లేదా నీరు ఇంకి పోవడం జరగదు. అలానే శాస్త్రీయంగా చాలా అనుకూలతలను ధృవీకరించబడ్డాయి. సాధారణ మట్టి వల్ల నిర్మాణాలు దెబ్బతింటాయి. ఇలాంటి పరిస్థితుల్లో రూ.12కోట్ల పూసుగుంట రహదారి పనులకు ఎప్పుడో ఐదారేళ్ల క్రితం తవ్విపెట్టిన "సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ కాలువల" మట్టిని తెచ్చేసి పనికానిచ్చేస్తే ఇదెంతవరకూ సమంజసమో ఆలోచించాలని ఆదివాసీలే కాలర్‌పట్టుకుంటున్నారు. ఇక్కడ లోతుగా ఆలోచించాల్సిన అంశాన్ని మరచిపోరాదు. లిఫ్ట్ కాలువల మట్టిని రోడ్డు నిర్మాణానికి తరలించడానికి "ఆర్అండ్‌బి" వాళ్ళు "ఇరిగేషన్" వారికి 3000 క్యూబిక్‌మీటర్ల మట్టి పట్టుకుపోయేందుకు డబ్బులు కట్టినట్లు తెలిసింది. ఇదే నిజమైతేకనుక మొత్తం 6 కిలోమీటర్ల నిడివి రహదారి నిర్మాణపు ఎర్త్‌వర్క్‌కి ఈ 3000 క్యూబిక్‌మీటర్లే సరిపోతుందా ? అస్సలు చాలదుకాక చాలదు. ఒక కిలోమీటర్ కి గరిష్ఠంగా 400 ట్రిప్పులు పడతాయని ఓ సీనియర్ కాంట్రాక్టర్ ప్రభాతవార్తకు వివరించారు. 3000 క్యూబిక్ మీటర్లంటే కేవలం 120 ట్రక్కులు మాత్రమేనని ఆయన అన్నారు. అంటే ఇందులో కూడా మోసమేనా. ఏదో మొక్కుబడికి ఇరిగేషన్‌కి డబ్బు కట్టినట్లు కట్టి.,మిగిలిందంతా చీకటి వ్యాపారమేనన్నమాట. ఇరిగేషన్‌కి డబ్బు కట్టింది నిజమైతే "ఎస్టిమేషన్‌లో గ్రావెల్" అని ఎందుకు పొందుపరిచారు. దీన్నిబట్టి చూస్తే ఇప్పటికే తవ్విపెట్టి ఉంచిన రెడీమేడ్ మట్టి దిబ్బల్ని సులువుగా ఏ మాత్రం అలసట లేకుండా మరేమాత్రం డబ్బు ఖర్చు కాకుండా.,తెచ్చి పారేసి, బిల్లులు మాత్రం పక్కాగా ఇంచక్కా గ్రావెల్ కి డ్రా చేసుకుంటారన్నమాట. ఎంత దారుణం. గిరిజనానికి ఎంత వెన్నుపోటు ? ఈ లిఫ్ట్ మట్టిలో నానారకాల జాతుల లక్షణాలున్నాయి. నల్లరేగడి, సుద్ద, వగైరా వగైరా. మరి దీన్ని పొరలుగా వాడితే ఎంత కాలం ఈ పనులు నిలబడతాయో పాలకులు ఆలోచించాలి. ఇప్పటికే అనుమతి లేని హెచ్‌ఎల్‌బి లకు వాగుల్లోని ఇసుకని వాడేసి, గోదారి బిల్లులు భోంచేసినట్లు ఆరోపణలున్నాయి. ఇప్పుడు తాజాగా ఈ అక్రమం. ఇలా ఎన్నిరోజులు లాగుతారు. అదేమంటే ఈ పనులు ఎప్పుడో మంజూరయ్యాయని, నాటి రేట్లతో ఈనాడు పనిచేయడం కష్టంగా ఉందని సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. కాంట్రాక్టర్లకన్నా ముందు ఇంజనీర్లే కన్నీరుమున్నీరవుతూ సమర్ధించుకోవడం విడ్డూరం. ఇందులో మరో ట్విస్ట్ ఏమంటే ఈ పనులను ఇప్పుడెవరైతే నిర్వహిస్తున్నారో.,గతంలో అనేకమార్లు వీళ్ళే ఈ పనులు చేయలేమని చేతులెత్తేయడంతో పలుమార్లు టెండర్లు రద్దయ్యాయి. ఆరోజున గిట్టుబాటు కాని పనులు ఇప్పుడెలా అక్కరకు వస్తాయో వాళ్లకే తెలియాలి. ఒకవేళ గిట్టుబాటు కాకపోతే.,గిట్టుబాటు అయ్యేలా గిరిజన గూడాలకు రోడ్డు వేస్తే నాణ్యత గురించి ఇక అడిగేపనేలేదు.

**-నాణ్యతలో రాజీపడే పని లేదు : ఎంఎల్ఏ జారె**

ఈ అడ్డగోలు పనులపై అశ్వారావుపేట ఎంఎల్ఏ జారె ఆదినారాయణ కూడా స్పందించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీపడే పనిలేదని ఆయన ప్రబాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడుతూ చెప్పారు. ఇన్నేళ్ళ తర్వాత పూసుగుంట దారికి మోక్షం దక్కుతున్నదని, తానీ విషయంలో ఎంతమంది చుట్టూ ఎన్నిసార్లు తిరిగి మంజూరు సాధించానో తనకే తెలుసునని అన్నారు. అందువల్ల మారుమూల గ్రామాలను బాహ్యప్రపంచంతో కలిపే రోడ్డు పదికాలాలపాటు నిలబడాలని ఆకాంక్షించారు. అంతే కాదు తక్షణం తాను పనుల నాణ్యతపై తనిఖీ చేస్తానని ఉదయం 10 గంటల సమయంలో చెప్పడమే కాకుండా ఆ తర్వాత గంటలోపే పూసుగూడెం రహదారి నిర్మాణ తీరుతెన్నులను పరిశీలించి, ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యత లేకుంటే సహించబోనని హెచ్చరించారు. మరి ఇప్పటికే పోసిన సీతారామా మట్టిని తొలగిస్తారా..,ఏదో ఎంఎల్ఏ ఇలానే చెబుతారులే అని లైట్‌గా తీసుకుంటారో చూడాలి.

**-గ్రావెలే పోయాలని లేదు : డిఇఇ ప్రకాష్**

దీనిపై ప్రభాతవార్త ఆర్అండ్‌బి డిఈఈ ప్రకాష్ తో ఫోన్‌లో ప్రస్తావించగా, ఆయన ఏమంటారంటే..గ్రావెలే వెయ్యాలని ఏమీ లేదండీ.,పదికిలోమీటర్ల రేడియస్‌లో ఎక్కడైనా ఏదైనా తెచ్చుకోవచ్చుండీ అని స్పష్టం చేశారు. ఎస్టిమేషన్లో గ్రావెల్‌తో ఎర్త్‌వర్క్ చేయమని లేదా అంటే సమాధానాన్ని దాటవేశారు. ఐతే నాణ్యత విషయంలో వస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఖండిస్తూ ఈ పనులు బ్రహ్మాండంగా ఉన్నాయని తనకు తాను కితాబునిచ్చుకున్నారు.